# పంచగ్రంథము

రెండవ పాఠము

## సంపూర్ణమైన లోకము

Manuscript

thirdmill

Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీలలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాటశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు

కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# విషయ సూచిక


ఉపోద్ఘాతం ........ 1
సమీక్ష ........ 2
ప్రేరణ ........ 2
విశ్వసనీయత ........ 2
ఆకృతి ........ 2
నేపథ్యము ........ 3
అందుబాటులో ఉండుట ........ 3
పాలుపంచుకొనుట ........ 4
ఉద్దేశ్యము ........ 5
చీకటి గజిబిజి లోకము ........ 7
ఆదర్శపూర్వక లోకము ........ 8
ఆరు దినముల ఆదేశములు ........ 9
వాస్తవిక అర్థము ........ 11
చీకటి గజిబిజి లోకము ........ 11
ఆదర్శపూర్వక లోకము ........ 13
ఆరు దినముల ఆదేశములు ........ 15
ఐగుప్తు నుండి విమోచన ........ 15
కనానును స్వాధీనం చేసుకొనుట ........ 16
ఆధునిక అనువర్తన ........ 18
ఆరంభము ........ 19
కొనసాగింపు ........ 21
నెరవేర్పు ........ 22
ముగింపు ........ 23





వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# ఉపోద్ఘాతం

కొన్ని సంవత్సరాల క్రితం, నేను నా కారును నడుపుచుండగా పట్టాలు తప్పిన ఒక రైలుబండిని చూశాను. అవును, అది ఎటూ కదలలేక నిలబడియుంది. అది నడవవలసిన పట్టాల నుండి తప్పిపోయినప్పుడు ఒక రైలుబండి ఎటూ కదల లేకుండా ఉంటుంది, మరియు చుట్టూ పరిస్థితి అస్తవ్యస్తమవుతుంది.

సరే, అన్నిటికి ఆరంభములో తన యొక్క సృష్టి అనుసరించుట కొరకు దేవుడు ఒక పట్టాను, లేక మార్గమును ఏర్పరచాడు, మరియు ఈ మార్గము దేవుని సృష్టిని అద్భుతమైన మహిమకరమైన గమ్యమునకు చేర్చవలసియుండెను. కాని మరలా మరలా, మానవులు సృష్టి కొరకు దేవుడు ఏర్పరచిన మార్గమును అనుసరించుటలో విఫలమయ్యారు. మనము లోకమును తప్పుదారి పట్టించి ఒక పెద్ద అస్తవ్యస్తమైన పరిస్థితికి కారణమయ్యాము.

ఈ పాఠ్య క్రమములో, లోక చరిత్రలోని ఆదిమ సంవత్సరములలో దేవుడు సృష్టి కొరకు ఏర్పరచిన మార్గమును గూర్చి మనము అధ్యయనము చేద్దాము — వీటిని మనము క్రైస్తవ పరిసరాలలో “సృష్టి నియమములు” అని పిలుస్తాము. మరియు మనము చాలాసార్లు *ప్రాచీన చరిత్ర* అని పిలిచే ఆదికాండము 1-11 అధ్యాయములను విశదీకరిద్దాము. మోషే నాయకత్వములో ఇశ్రాయేలు ప్రజలు నడవాలని దేవుడు ఆశించిన అద్భుతమైన మార్గమును చూచుటకు బైబిలులోని ఈ అధ్యాయములు మనకు సహాయపడతాయి. మరియు నేడు ఆయన ప్రజలు నడవవలసిన మార్గమును కూడా అవి మనకు చూపుతాయి.

మన మొదటి పాఠమునకు, “సంపూర్ణమైన లోకము” అని పేరు పెట్టాము, ఎందుకంటే ఆయనను బహుగా సంతోషపరచిన సంపూర్ణమైన క్రమముగా లోకమును దేవుడు ఎలా సృష్టించాడో మోషే మొదటిగా వర్ణించిన ఆదికాండము 1:1-2:3 మీద మన దృష్టిని కేంద్రీకరించబోతున్నాము.

మనము చూడబోవుచున్నట్లు, మోషే దినములలో దేవుడు ఇశ్రాయేలును నడిపించిన గమ్యమునకు ఈ ఆదర్శపూర్వకమైన లోకము ముందస్తు సూచనగా లేక ఎదురు చూపుగా ఉండినది — చరిత్ర అంతటిలో తన ప్రజలందరినీ దేవుడు నడిపించుచున్న అదే గమ్యమిది. ఇది కేవలం ఆరంభములో పరిస్థితులు ఎలా ఉన్నాయో మాత్రమే మనకు చూపదుగాని, మన జీవితము ఇప్పుడు ఎలా ఉండాలి, మరియు యుగాంతములో మన లోకము ఏ విధముగా ఉంటుందో కూడా తెలియజేస్తుంది.

ఈ పాఠం నాలుగు భాగములుగా విభాగించబడినది: మొదటిగా, ఆది. 1-11 లోని ప్రాచీన చరిత్ర యొక్క సమీక్షను మనము చూద్దాము. రెండవదిగా, మన దృష్టిని ఆది. 1:1-2:3కు కుదించి, దాని యొక్క సాహిత్య నిర్మాణమును చూద్దాము. మూడవదిగా, దాని నిర్మాణము యొక్క వెలుగులో ఆదికాండములోని ఈ భాగము యొక్క వాస్తవిక అర్థమును పరిశీలన చేద్దాము. మరియు నాల్గవదిగా, ఈ వాక్య భాగమునకు సరియైన ఆధునిక అనువర్తనను మనము చూద్దాము. ఆది. 1-11లోని ప్రాచీన చరిత్ర అంతటి యొక్క సమీక్షను చూస్తూ ఆరంభిద్దాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# సమీక్ష

ఆది. 1-11ను మనము పరిశీలించు పద్ధతి ఆరంభములో కొంచెం అపూర్వమైనదిగా అనిపించవచ్చు. కాబట్టి, మన సాధారణ ప్రణాళికను మనము వివరించాలి. బైబిలులోని ఈ భాగము మీద మనము చేయు అధ్యయనమును కనీసం మూడు ఆలోచనలు నడిపిస్తాయి: మొదటిగా, ఈ అధ్యాయముల యొక్క ప్రేరణ; రెండవదిగా, ఈ అధ్యాయముల వెనుక ఉన్న సాహిత్య నేపథ్యము; మరియు మూడవదిగా, ఈ అధ్యాయములు వ్రాయబడుటకు గల ఉద్దేశ్యము.

మొదటి స్థానములో, ఆది. 1-11తో సహా లేఖనమంతా దేవుని ద్వారా ప్రేరేపించబడింది అను విషయము పట్ల మేము సంపూర్ణ సమర్పణ కలిగియున్నాము.

## ప్రేరణ

ప్రేరణను గూర్చి ఇవాంజెలికల్ క్రైస్తవులమైన మనము కలిగియున్న అవగాహన ఆదికాండములోని ఈ భాగము యొక్క రెండు ప్రాముఖ్యమైన లక్షణములను మనకు జ్ఞాపకము చేస్తుంది: మొదటిగా, దాని విశ్వసనీయత, మరియు రెండవదిగా, దాని ఉద్దేశపూర్వక ఆకృతి.

### విశ్వసనీయత

ఇది దేవుని ద్వారా ప్రేరేపించబడింది కాబట్టి బైబిలులోని ఈ భాగము పూర్తిగా విశ్వసనీయమైనదని మేము బలమైన మాటలతో ఉద్ఘాటిస్తాము. ఇప్పుడు, బైబిలులోని ఈ భాగమును చదువునప్పుడు అనేక చారిత్రిక సమస్యలు వెలుగులోనికి వస్తాయి, మరియు వీటిలో కొన్ని సమస్యలు ఇంకా పూర్తిగా పరిష్కరించబడలేదు. కాని మన ఉద్దేశ్యముల కొరకు దైవిక ప్రేరణ చారిత్రిక విశ్వసనీయతను సూచిస్తుంది అని చెబితే సరిపోతుంది. ఆదికాండములోని ఈ భాగమును చారిత్రిక సత్యముగా పాఠకులు స్వీకరించాలని మోషే ఉద్దేశించాడు. ఇప్పుడు, మిగిలిన లేఖన భాగముల వలెనె, దీని యొక్క చారిత్రిక కోణములను అపార్థము చేసుకోకుండా ఉండుటకు ఈ వాక్య భాగములను మనము జాగ్రత్తగా వ్యాఖ్యానించాలి. ఏది ఏమైనా, ఆదికాండము 1-11లో ఉన్న వృత్తాంతములు నమ్మశక్యమైనవని ఇతర బైబిలు రచయితలు, మరియు స్వయంగా యేసు కూడా నమ్మారని స్పష్టమవుతుంది. ఈ అధ్యాయములు పురాతన కాలములలో జరిగిన సన్నివేశముల యొక్క నిజమైన మరియు విశ్వసనీయమైన నివేదికలు అనే నమ్మిక మీద ఈ పాఠములు నిర్మించబడినవి.

ప్రాచీన చరిత్ర విశ్వసనీయమైనది అని మనము నమ్మినప్పుడు, ఒక విశేషమైన ఆకృతిని అనుసరించి ఈ అధ్యాయములలోని విషయములను ఎన్నుకొని అమర్చునట్లు దేవుడు మోషేను ప్రేరేపించాడు అని కూడా మనము ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి.

### ఆకృతి

దీనిని గూర్చి ఈ విధంగా ఆలోచించండి: ఆదికాండము 1-11, సృష్టి మొదలుకొని క్రీ.పూ. 2000-1800 మధ్య కాలములో నివసించిన అబ్రాహాము దినముల వరకు ఉన్న ప్రపంచ చరిత్ర అంతటిని



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

వర్ణిస్తుంది. ఇప్పుడు ఈ పదకొండు చిన్న అధ్యాయములలో మోషే ఈ కాలములో జరిగిన సన్నివేశములను గూర్చి వ్రాసిన విషయముల కంటే చాలా ఎక్కువ విషయములను విడిచిపెట్టేశాడు అని మనమంతా సమ్మతిస్తాము. కాబట్టి, ఆది. 1-11ను అర్థము చేసుకొనుటకు ఈ ఎంపికలను మరియు అధ్యాయముల యొక్క అమరికను కూడా మనము పరిగణలోనికి తీసుకోవాలి. మోషే ఏ విధంగా ఈ ప్రాచీన చరిత్రను రూపించాడో మనము పరిశీలించుచుండగా, మనము కొన్ని ప్రాముఖ్యమైన ప్రశ్నలకు జవాబులను ఇవ్వగలుగుతాము. ఈ కొంత సమాచారమును దీనిలో చేర్చుటకు దేవుడు మోషేను ఎందుకు ప్రేరేపించాడు? మరియు మోషే వీటిని అమర్చిన విధముగా అమర్చుటకు దేవుడు అతనికి ఎందుకు అనుమతి ఇచ్చాడు?

మోషే ఈ విధముగా ఎందుకు వ్రాశాడో అర్థము చేసుకొనుటకు, ఆయన దినములలో ఉనికిలో ఉండిన సాహిత్య పరంపరల యొక్క నేపథ్యమును ఒకసారి మనము చూడాలి.

## నేపథ్యము

పురాతన పశ్చిమ ఆసియా యొక్క సాహిత్యము మన ఉద్దేశ్యముల కొరకు చాలా ప్రాముఖ్యమైనదిగా ఉన్నది ఎందుకంటే మొదటిగా, ఇతర ప్రాచీన కథనములు కూడా మోషేకు ధారాళంగా అందుబాటులో ఉండినవి, మరియు రెండవదిగా, మోషే ఇతర ప్రాచీన కథనములతో పాలుపంచుకున్నాడు.

### అందుబాటులో ఉండుట

ప్రపంచము యొక్క ఆవిర్భవమును గూర్చి వ్రాసిన వారిలో మోషే మొదటి వ్యక్తి కాదని పురావస్తుశాస్త్ర పరిశోధనలు తెలియజేస్తాయి. ఖచ్చితముగా చెప్పాలంటే, దేవుడు మోషేను ప్రేరేపించాడు కాబట్టి, అతని కథనము వాస్తవమైయున్నది. అయితే పశ్చిమ ఆసియాలోని అనేక దేశములు మరియు గుంపులు ప్రాచీన చరిత్రను గూర్చి ఎన్నో కల్పనా కథలు మరియు పురాణాలు వ్రాసిన కాలములో మోషే దీనిని వ్రాయుట జరిగింది.

ఈ పురాతన సాహిత్యములలో కొన్ని సుపరిచితమైనవి. ఎనుమ ఎలిష్, లేక బబులోను సృష్టి వృత్తాంతము, లేక గిల్గమేష్ పురాణములోని "టాబ్లెట్ ఎలెవన్," లేక బబులోను జలప్రళయ వృత్తాంతమును గూర్చి అనేకమంది ప్రజలు వినే ఉంటారు. నానా విధములైన ప్రాచీన కథనములు ఐగుప్తు మరియు కనానులో కూడా వ్రాయబడినవి. ఇవి మరియు అనేక ఇతర పురాతన ప్రపంచములోని ప్రతులు విశ్వము యొక్క ఆరంభములు మరియు ఆదిమ చరిత్రను గూర్చి వ్రాశాయి.

ఇంత మాత్రమేగాక, అనేక పురాతన పశ్చిమ ఆసియా ప్రతులు మోషే యొక్క యౌవ్వన కాలములో అతనికి అందుబాటులో ఉండినవి. మోషే ఐగుప్తు రాజ దర్బారులో విద్యనభ్యసించాడు, మరియు అతనికి పురాతన ప్రపంచ సాహిత్యము తెలిసియుండెను అని అతని రచనలు సూచించుచున్నాయి. ప్రాచీన కాలమును గూర్చి దైవిక-ప్రేరణ గల నిజమైన కథనమును మోషే వ్రాయుచుండగా, పురాతన పశ్చిమ ఆసియాలోని ఇతర పరంపరలను గూర్చిన జ్ఞానము కూడా అతడు కలిగియుండెను.

ఇతర ప్రాచీన కథనములు కూడా మోషేకు అందుబాటులో ఉన్నాయని తెలుసుకున్నాము కాబట్టి, ఇప్పుడు మరొక ప్రశ్నను అడుగు స్థితిలో మనము ఉన్నాము. ఇతర సంస్కృతులలో ఉన్న కల్పనా కథలు మరియు పురాణములతో మోషే ఎలా పాలుపంచుకున్నాడు?

## పాలుపంచుకొనుట

ఈ పాఠ్య క్రమము అంతటిలో మనము చూడబోవుచున్నట్లు, మోషే ఇతర ప్రాచీన పరంపరలతో అనుకూలముగాను మరియు ప్రతికూలముగా కూడా సంకర్షించాడు.

ఒక వైపున, అబద్ధమును సత్యముతో ఎదురించుటకు మోషే ఆదిమ కాలముల యొక్క చరిత్రను వ్రాశాడు. మోషే నాయకత్వము వహించిన ఇశ్రాయేలీయులు అన్ని విధాలుగా అన్యుల ద్వారా ప్రభావితము చేయబడ్డారని మనము ఎల్లప్పుడు జ్ఞాపకముంచుకోవాలి. అనేకమంది దైవములు చేసిన కృషి మరియు సంఘర్షణల ద్వారా లోకము పుట్టింది అని నమ్మునట్లు వారు శోధింపబడ్డారు. వారు తమ పితరుల యొక్క నిజమైన విశ్వాసమును తిరస్కరించారు, లేక ఈ సత్యమును ఇతర దేశములలోని మత నమ్మకములతో కలగలిపారు. అనేక విధాలుగా, సన్నివేశము వాస్తవముగా జరిగిన విధానమును దేవుని ప్రజలకు తెలియజేయుటకు మోషే ప్రాచీన కాలముల యొక్క వృత్తాంతమును వ్రాశాడు. ఇతర మతములలోని అబద్ధముల స్థానములో యెహోవా వాదము యొక్క సత్యమును స్థాపించాలని అతడు కోరాడు.

అదే సమయములో, అబద్ధ కల్పనలను ప్రతికూలముగా వ్యతిరేకించు ఉద్దేశ్యముతో పాటుగా ఆ కాలములోని సాహిత్య పరంపరలతో అనుకూలముగా కూడా మోషే పాలుపంచుకున్నాడు. ఇశ్రాయేలీయులు దేవుని సత్యమును అర్థము చేసుకొను విధముగా వారికి అందించుటకు అతని రచనలు ఉద్దేశ్యపూర్వకముగా ఇతర పురాతన పశ్చిమ ఆసియా రచనలను పోలియుండినవి. మోషే కథనమునకు మరియు అనేక ప్రాముఖ్యమైన ఇతర సాహిత్యములకు అనేక పోలికలు ఉన్నప్పటికీ, ఒక విశేషమైన సాహిత్య పరంపరతో ఉన్న నాటకీయమైన సారూప్యతను గూర్చి ఈ మధ్య పురావస్తుశాస్త్ర పరిశోధన ఒకటి వెల్లడించింది.

1969లో *అత్రహాసిస్: ది బాబిలోనియన్ స్టోరీ అఫ్ ది ఫ్లడ్* అను పేరుతో ఒక ప్రాముఖ్యమైన ప్రతు ముద్రించబడింది: ఈ ప్రతు యొక్క పరంపర ఎంత పురాతనమైనదో మనము స్పష్టముగా చెప్పలేముగాని, ఇది మనకు చాలా ప్రాముఖ్యమైనది ఎందుకంటే ఇంతకు ముందు వేర్వేరుగా మాత్రమే తెలిసిన అనేక ముక్కలను అది కలిపి ఒక వృత్తాంతముగా అందిస్తుంది.

*అత్రహాసిస్ ఎపిక్* ఒక సాధారణ మూడింతల నిర్మాణమును అనుసరిస్తుంది: ఇది మానవాళి యొక్క సృష్టితో ఆరంభమవుతుంది. మానవాళి యొక్క సృష్టి తరువాత ఆదిమ మానవ చరిత్ర యొక్క నివేదిక ఉన్నది, మరియు ఇది ముఖ్యముగా మానవ జాతి ద్వారా లోకములో కలిగిన చెడుతనము మీద దృష్టిపెడుతుంది. మరియు చివరిగా, తీర్పు ప్రళయము మరియు ఒక నూతన లోక క్రమము ద్వారా ఈ చెడుతనము సరిచేయబడింది.

ఆదికాండమును *అత్రహాసిస్*తో పోల్చినప్పుడు ఒక ఉద్దేశపూర్వకమైన పోలికగల నిర్మాణముతో మోషే తన నివేదికను నమోదు చేశాడు అనే ఆలోచన పుడుతుంది. మొదటిసారి చూస్తే, ఆదికాండము 1 నుండి 11 ఎలాంటి కొనసాగింపు లేకుండా ఒక అంశము నుండి మరొక అంశములోనికి ప్రవేశించు ఒక



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

నివేదికల సంపాదకీయము అన్నట్లు అనిపిస్తుంది, కాని *అత్రహాసిస్* తో ఉన్న విశాలమైన సమాంతరాలను గమనించుట ద్వారా మాత్రమే మోషే యొక్క ప్రాచీన చరిత్ర ఏక కథన రూపములో ఉన్నదని మరియు పోలికగల నిర్మాణము ఉన్నదని మనము గమనించవచ్చు.

ఆదికాండము 1-11 మూడు భాగములుగా విభాగించబడినది: మొదటిగా 1:1-2:3లో ఆదర్శపూర్వకమైన సృష్టి; రెండవదిగా, ఆదికాండము 2:4-6:8లో మానవ పాపము వలన లోకము చెడిపోవుట; మరియు చివరిగా, ఆదికాండము 6:9-11:9లోని జలప్రళయము మరియు నూతన క్రమము.

ఇప్పుడు మనము మూడవ ప్రశ్న అడుగు పరిస్థితిలో ఉన్నాము: మోషే ఆదికాండము 1-11ను ఎందుకు వ్రాశాడు? తన ఇశ్రాయేలీయ పాఠకులకు అతడు ఏమి తెలియజేయాలి అనుకున్నాడు?

## ఉద్దేశ్యము

ఒక సాధారణ స్థాయిలో, మోషే ఇశ్రాయేలుకు మునుపటి కాలమును గూర్చిన సత్యమును బోధించాలనుకున్నాడు అనే నిశ్చయతను మనము కలిగియుండవచ్చు. ప్రపంచ చరిత్ర యొక్క ఆరంభ సంవత్సరములలో వారి దేవుడు ఏమి చేశాడో వారు తెలుసుకోవాలని అతడు కోరాడు. ఇతర దేశములలోని కల్పనా కథలు వాటిలోని దృష్టికోణములను గూర్చి ఆ దేశ ప్రజలను ఒప్పింపజేయుటకు ఏ విధంగా ఇవ్వబడినవో, అదే విధంగా వారి విశ్వాసము యొక్క చారిత్రిక సత్యములను గూర్చి ఇశ్రాయేలుకు నిశ్చయతను కలుగజేయాలని మోషే కోరాడు.

కాని దగ్గరగా పరిశీలన చేయుట ద్వారా, మోషే యొక్క ప్రాచీన చరిత్ర వెనుక ఉన్న మరొక ఉద్దేశ్యమును మనము చూడబోవుచున్నాము. విశేషముగా, ఇశ్రాయేలు వారు తమను తాము దేవుని చిత్తమునకు అప్పగించుకొను విధముగా అతడు దీనిని వ్రాశాడు. ఇప్పుడు, ఆది. 1-11 చదివిన ప్రతి ఒక్కరికీ ఈ అదనపు ఉద్దేశ్యము వెంటనే కనిపించదు, కాని ఇతర ప్రాచీన కథనములు కూడా ఇదే ఉద్దేశ్యమును పంచుకున్నాయి అని మనము గుర్తించినప్పుడు ఇది స్పష్టమవుతుంది.

పురాతన లోకము యొక్క ప్రాచీన కథనముల యొక్క ఉద్దేశ్యమును మనము అర్థము చేసుకొనుటకు ముందు, విశ్వము అసాధారణమైన విశ్వ సంబంధ జ్ఞానము ద్వారా నిర్మించబడింది లేక క్రమపరచబడింది అని అనేక పురాతన పశ్చిమ ఆసియా సంస్కృతులు నమ్మాయని మనము గ్రహించాలి. దాని యొక్క ఆదర్శపూర్వక స్థితిలో, విశ్వము ఈ జ్ఞానము లేక దైవిక క్రమమును అనుసరించి కార్యము చేసింది. మరియు ఈ దైవిక క్రమమును వీలైనంతగా అనుసరించుట సమాజములో రాజు మొదలుకొని బానిస వరకు ప్రతి వ్యక్తి యొక్క బాధ్యతయైయుండినది.

ఇప్పుడు దీనికి పురాతన పశ్చిమ ఆసియాలో ఉన్న ప్రాచీన కల్పనా కథలు మరియు పురాణాలతో సంబంధం ఏమిటి? ఇశ్రాయేలు చుట్టూ ఉన్న సంస్కృతులలో కాలము యొక్క ఆరంభములో జరిగిన సన్నివేశములను గూర్చి మాట్లాడిన ప్రాచీన కథనములు ఉనికిలో ఉండినవి. పురాతన కాలములలో దైవములు లోకములో నిలబెట్టిన నిర్మాణములను వివరించుటకు వారు దీనిని చేశారు. ప్రాచీన కాలములను గూర్చిన వారి పరంపరలు ఆదిమ లోక చరిత్రను గూర్చి మాత్రమే ఆలోచన చేయలేదు. తమ వర్తమాన మతసంబంధమైన మరియు సామాజిక కార్యక్రమాలను సమర్థించుటకు వారు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

తమ ప్రాచీన కథనములను వ్రాశారు. ఈ పాఠ్యభాగముల యొక్క రచయితలు, వీరు చాలా సార్లు యాజకులైయుండిరి, తమ దినములలో పరిస్థితులు ఏ విధంగా ఉండాలో వర్ణించుటకు దైవములు లోకమును వాస్తవికముగా ఏ విధముగా అమర్చారో తెలియజేశారు. కొన్నిసార్లు, వారు దేవాలయములు, యాజకులు, మరియు ఆచారములు వంటి మత సంబంధమైన విషయముల మీద ప్రత్యేకముగా దృష్టిపెట్టారు. ఏ దేవాలయము దైవముల అనుగ్రహమును కలిగియున్నది, మరియు ఏ యాజక కుటుంబము సేవ చేయవలెను? మరి కొన్ని సార్లు, వారు రాజకీయ శక్తి మరియు నియమాలు వంటి విశాలమైన సామాజిక నిర్మాణములను గూర్చి ఆలోచన చేశారు. రాజు ఎవరైయుండాలి? కొంత మంది ప్రజలు ఎందుకు బానిసలైయున్నారు? విశ్వము కొరకు వారు నిర్ణయించిన నిర్మాణములైన దైవముల యొక్క సృష్టి నియమములను ప్రజలు అనుసరించాలని వారి కల్పనా కథలు పిలుపునిచ్చాయి.

ఈ పాఠములలో మనము చూడబోవుచున్నట్లు, ఇలాంటి కారణములతోనే మోషే కూడా ఆదికాండము 1-11 అధ్యాయములను వ్రాశాడు. ఒక వైపున, పురాతన కాలములలో యెహోవా సృష్టించిన మరియు ఆజ్ఞాపించిన మార్గముల మీద విశేషమైన దృష్టిని పెట్టి మోషే ప్రాచీన చరిత్రను వ్రాశాడు. సృష్టి మొదలుకొని బాబేలు గోపురము వరకు, చాలా కాలం క్రితం జరిగిన విషయములను గూర్చి మోషే ఇశ్రాయేలుకు చెప్పాడు. అయినను అతడు దీనిని కేవలం చారిత్రిక ఆసక్తితో మాత్రమే చేయలేదు. మోషే ఇశ్రాయేలీయులను ఐగుప్తులో నుండి వాగ్దాన దేశమునకు నడిపించుచుండగా, అతడు వాస్తవానికి ఇశ్రాయేలు ప్రజలను తప్పుదారి పట్టించుచున్నాడు అని నమ్మిన అనేకమంది ప్రత్యర్థులను అతడు ఎదుర్కొన్నాడు. మరియు ఈ వ్యతిరేకతకు స్పందనగా, ఇశ్రాయేలు కొరకు మోషే యొక్క పథకములు మరియు లక్ష్యములు లోకమునకు దేవుడిచ్చిన ఆకృతిని పోలినవిగా ఉన్నాయని ప్రాచీన చరిత్ర తెలియపరచింది. ఫలితంగా, మోషే యొక్క కార్యక్రమమును తిరస్కరించుట దేవుని యొక్క నియమాలను తిరస్కరించుట అవుతుంది.

ఆదికాండము 1:1-2:3లో ఆదర్శపూర్వకమైన సృష్టిని గూర్చి తాను ఇచ్చిన నివేదికలో, ఇశ్రాయేలు కనాను వైపుకు వెళ్లుట ద్వారా వారు వాస్తవానికి దేవుడు దాచియుంచిన స్థలమునకు వెళ్లుచున్నారని మోషే చూపాడు. 2:4-6:8లో లోకములోని చెడుతనమును గూర్చి అతడు ఇచ్చిన నివేదికలో, ఐగుప్తు చెడుతనము మరియు కష్టము ఉన్న స్థలమని, తద్వారా అది పాపమునకు తగిన దేవుని శాపమును అనుభవించింది అని మోషే చూపాడు. చివరిగా, ఆదికాండము 6:9-11:9లో జలప్రళయము మరియు తరువాత వెలువడిన నూతన క్రమమును గూర్చి తాను ఇచ్చిన నివేదికలో, తనకు ముందు వచ్చిన నోవహు లోకములోనికి నూతన క్రమమును మరియు ఆశీర్వాదములను తెచ్చిన విధముగానే అతడు ఇశ్రాయేలునకు నూతన క్రమముతో సహా అనేక ఆశీర్వాదములను తెచ్చుచున్నానని మోషే వారికి చూపాడు. ఇశ్రాయేలు యొక్క భవిష్యత్తు కొరకు మోషే కలిగియుండిన దర్శనమును ఈ ప్రాచీన సత్యములు పూర్తిగా సమర్థించాయి. ఈ సత్యములను గూర్చి ఇశ్రాయేలును అతడు ఒప్పించగలిగితే, ఇశ్రాయేలులో నమ్మకమైనవారు ఐగుప్తును విడచి కనాను దేశమును తమ దైవిక స్వాస్థ్యముగా స్వీకరిస్తారు.

అధ్యా. 1-11లోని ప్రాచీన చరిత్ర యొక్క సాధారణ పద్ధతికి మనము పరిచయమును అందించాము కాబట్టి, ఆదికాండములోని మొదటి భాగము యొక్క వివరములను చూచు పరిస్థితిలో మనము ఉన్నాము: ఆదికాండము 1:1-2:3లో వర్ణించబడిన దేవుని యొక్క ఆదర్శపూర్వకమైన లోకము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

సాహిత్య నిర్మాణము: బైబిలులోని ఆరంభ అధ్యాయమును గూర్చి అనేకమంది ఇవాంజెలికల్ క్రైస్తవులు ఆలోచించునప్పుడు, దాని అనువాదము చుట్టు ఉన్న వివాదములను గూర్చి వారు ఆలోచన చేస్తారు. దేవుడు లోకమును ఆరు సాధారణమైన దినములలో సృష్టించాడా? ఆదికాండము 1లో ఉన్న "రోజులు" గొప్ప యుగములా లేక శకములా? లేక ఆదికాండము 1 ఒక పద్యభాగ, చరిత్రకాని దేవుని సృష్టి కార్యము యొక్క వేడుకా? ఇవాంజెలికల్ పరిసరాలలో ఈ స్థానములన్నీ అంగీకారమైనవే. దేవుడు లోకమును నేటి వంటి ఆరు సాధారణమైన దినములలో సృష్టించాడని ఆదికాండము 1 బోధిస్తుంది అనేది నా అభిప్రాయమైనప్పటికీ, బైబిలును నమ్ము క్రైస్తవులంతా ఈ అభిప్రాయమును కలిగియుండరు.

ఈ పాఠంలో ఆదికాండము యొక్క ఆరంభ అధ్యాయములను మనము చూచుచుండగా, ఇలాంటి చారిత్రిక సమస్యలను గూర్చి ఆలోచన చేయుట మన ఉద్దేశ్యము కాదు. మనము సాహిత్య సంబంధమైన ప్రశ్నల మీద ఎక్కువ దృష్టిపెడతాము. ఈ అధ్యాయమును మోషే ఎందుకు మరియు ఎలా వ్రాసాడు అను విషయము మీద మనము ఎక్కువ ఆసక్తిని చూపుతాము. ఈ వాక్యభాగములో ఎలాంటి సాహిత్య నిర్మాణములు కనిపిస్తాయి? మరియు మోషే ఉద్దేశ్యమును అర్థము చేసుకొనుటకు ఈ నిర్మాణములు మనకు ఎలా సహాయపడతాయి?

ఈ వాక్యభాగములో మూడు పెద్ద దశలు ఉన్నాయి అని చెబుతూ మనము ఆరంభించాలి, అవి, ఆరంభము, మధ్యము, మరియు ముగింపు. మోషే యొక్క సృష్టి వృత్తాంతము 1:1-2తో ఆరంభమవుతుంది. ఈ వచనములలోని విషయమును మనము "చీకటి గజిబిజి లోకము" అని క్రోడీకరించవచ్చు. అధ్యాయము 1:3-31 ఈ విషయముల యొక్క మధ్య భాగముగా ఉన్నది మరియు దీనిలో "సృష్టి యొక్క ఆరు రోజులు" అని పిలువబడునది లేక సృష్టిని "శాసించిన ఆరు దినములు" అని మనము పిలచునది ఉన్నది. చివరిగా, 2:1-3 విశ్రాంతి దినము, లేక దీనిని మనము "ఆదర్శపూర్వకమైన లోకము" అని పిలుస్తాము.

ఈ నిర్మాణము యొక్క మూడు భాగములన్నిటిని మనము ఇక్కడ విశదీకరిద్దాము, చీకటి గజిబిజి లోకముతో ఆరంభిద్దాము. రెండవదిగా, ఆదర్శపూర్వకమైన లోకముతో వ్యవహరించు ఆఖరి భాగమును మనము పరిశీలన చేద్దాము. మరియు చివరిగా, శాసించిన ఆరు దినములను మనము చూద్దాము. మొదటిగా 1:1-2లోని చీకటి గజిబిజి లోకమును చూద్దాము.

## చీకటి గజిబిజి లోకము

ఆదికాండము 1 యొక్క మొదటి భాగమును చూసినప్పుడు, భూమిని కప్పిన గజిబిజికి దేవుని ఆత్మకు మధ్య చాలా ప్రాముఖ్యమైన నాటకీయమైన ఉద్రిక్తతను మనము చూస్తాము.

1:1-2 యొక్క ఆరంభము 1వ వచనములోని శీర్షికతో, మరియు 2వ వచనములో లోకము యొక్క ఆరంభ పరిస్థితిని వివరించుటతో రంగమును సిద్ధము చేస్తుంది. 1:2లో మోషే దీనిని అమర్చిన విధానమును వినండి:

> భూమి నిరాకారముగాను శూన్యముగాను ఉండెను; చీకటి అగాధ జలము పైన కమ్మియుండెను; దేవుని ఆత్మ జలములపైన అల్లాడుచుండెను (ఆది. 1:2).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఈ అధ్యాయము అంతటిలో కనిపించు నాటకీయమైన ఉద్రిక్తతను ఈ వచనము పరిచయం చేస్తుంది. ఈ ఉద్రిక్తతకు ఒక వైపున, లోకము “నిరాకారముగాను శూన్యముగాను” ఉండెను, లేక హెబ్రీలో ఇలా వ్రాయబడియున్నది, టోహు వబోహు (*וָבֹהוּ תֹהוּ*). దీని అర్థమును ఖచ్చితముగా తెలుసుకొనుటకు ఈ హెబ్రీ వ్యక్తీకరణము బైబిలులో తరచుగా కనిపించదు. కాని దీని అర్థము లోకము నివాసయోగ్యముకాని, మానవ జీవనమునకు విరోధముగా, మానవ జీవనమును ఆహ్వానించని ఎడారి లేక అరణ్యమును పోలియుండెను అని అనేక మంది పండితులు నమ్ముతారు. కాబట్టి, ఈ వాక్య భాగము యొక్క ఆరంభములో, నివాసయోగ్యము కాని, చీకటితో నిండిన, ప్రథమ, గజిబిజి గల అగాధము భూమియంతటిని నింపియుండెను అని మనము చూస్తాము.

ఈ నాటకీయ ఉద్రిక్తతలోని రెండవ మూలము 1:2లో కనిపిస్తుంది. “దేవుని ఆత్మ జలముల పైన అల్లాడుచుండెను” అని మోషే వ్రాశాడు. ఇక్కడ *మెరాచెఫెట్* (*מְרַחֶפֶת*) అను హెబ్రీ పదము ఉపయోగించబడినది, దీని అర్థము “పైన ఎగురుట,” లేక “పైన తిరుగుట.”

కాబట్టి ఈ వాక్యభాగము యొక్క ఆరంభములోనే ఒక నాటకీయమైన చిత్రమును మనము చూస్తాము. ఒక వైపున భూమి మీద మనము గజిబిజిని చూస్తాము; మరొక వైపున గజిబిజి పైన దేవుని ఆత్మ అల్లాడుటను మనము చూస్తాము. ఫలితంగా, భూమిని నింపిన గజిబిజిని పరిష్కరించుటకు దేవుడు కార్యము చేయుటకు సిద్ధమయ్యాడు. ఈ ఆరంభ నాటకీయ ఉద్రిక్తత అనేక ప్రశ్నలను లేవనెత్తింది: దేవుని ఆత్మ ఏమి చేస్తాడు? గజిబిజికి ఏమి జరుగుతుంది? ఆరంభ వచనముల యొక్క నాటకీయ ఉద్రిక్తతను మనస్సులో ఉంచుకొని, మోషే సృష్టి వృత్తాంతములోని చివరి భాగములో ఈ ఉద్రిక్తత యొక్క పరిష్కారమును చూచుటకు మనము సిద్ధముగా ఉన్నాము: ఆదికాండము 2:1-3లోని ఆదర్శపూర్వక లోకము.

## ఆదర్శపూర్వక లోకము

ఈ భాగము చాలా సులువుగా అమర్చబడింది. దేవుడు తన సృష్టి కార్యమును ముగించాడు అను సారాంశ కథనముతో ఇది 2:1లో ఆరంభమవుతుంది, మరియు 2:2-3లో దేవుని యొక్క విశ్రాంతితో ముగుస్తుంది. ఆది. 2:2-3లో మనము ఈ మాటలను చదువుతాము.

> దేవుడు తాను చేసిన తనపని యేడవదినములోగా సంపూర్తిచేసి, తాను చేసిన తన పని యంతటినుండి యేడవ దినమున విశ్రమించెను. కాబట్టి దేవుడు ఆ యేడవ దినమును ఆశీర్వదించి పరిశుద్ధపరచెను (ఆది. 2:2-3).

దేవుడు విశ్రాంతి దినమును విశేషముగా దీవించి, దానిని పరిశుద్ధపరచి విశ్రాంతికి వెళ్లుటను గూర్చి మోషే వివరించినప్పుడు, గజిబిజికి మరియు అల్లాడుచున్న దేవుని ఆత్మకు మధ్య ఉన్న ఉద్రిక్తతకు తెరపడింది అని అతడు ప్రకటించాడు. దేవుడు చీకటిని అణచివేసి, గజిబిజిగల అగాధమును శాసించి, తాను ఆదర్శపూర్వకముగా ఆజ్ఞాపించిన లోకమును బట్టి ఆనందించాడు. విశ్వము పరిపూర్ణమైన సమాధానమును కలిగియున్న ఈ అమోఘమైన సమాధానకరమైన దర్శనముతో సృష్టి వృత్తాంతము ముగుస్తుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మోషే యొక్క సృష్టి కథనము ఎలా మొదలవుతుందో మరియు ఎలా ముగుస్తుందో మనము చూశాము కాబట్టి, గజిబిజి గల లోకమునకు మరియు దేవుని అల్లాడుచున్న ఆత్మకు మధ్య ఉన్న ఉద్రిక్తత ఏ విధంగా పరిష్కరించబడినదో చూచుటకు దీనిని వివరించు ఈ వాక్య భాగము యొక్క మధ్య భాగమును చూద్దాము.

## ఆరు దినముల ఆదేశములు

1:3-31లో వివరించబడిన అద్భుతమైన ఆరు దినముల ప్రణాళికను ఆదేశించుట ద్వారా దేవుడు గజిబిజిని అదుపు చేశాడని ఈ లేఖన భాగము బోధిస్తుంది. మోషే మరలా మరలా ఈ క్రియలను “దేవుడు పలుకగా” అను మాటను ఉపయోగించి పరిచయం చేయుట ద్వారా ఈ భాగము యొక్క కేంద్ర దృష్టి స్పష్టమవుతుంది. దేవుడు ఈ భాగములో ముఖ్య పాత్ర కాబట్టి, మరియు ఆయన బలమైన మాట ఈ వచనముల యొక్క దృష్టియైయున్నది కాబట్టి ఇది ఇలా జరిగింది.

దేవుని మాట మాత్రమే లోకములో అద్భుతమైన క్రమమును కలిగించింది. ఇతర సంస్కృతులలో ఉన్న అనేకమంది కల్పనా దేవతలకు భిన్నముగా, ఆయన సృష్టిని చేయుచుండగా ఇశ్రాయేలు దేవుడు ఎలాంటి సంఘర్షణలనుగాని యుద్ధములనుగాని ఎదుర్కొనలేదు. ఆయన కేవలం మాట్లాడాడు అంతే, మరియు లోకము సరియైన క్రమమును సంతరించుకుంది. దీనిని మించి, దేవుని యొక్క నోటి మాట ఆయన యొక్క బలమైన జ్ఞానమును తెలియపరచింది. ఆయనకు ఉత్తమముగా అనిపించిన విధముగా దేవుడు లోకమునకు క్రమమును ఏర్పరచాడు.

దేవుడు సృష్టిని ఆదేశించుట మూడేసి చొప్పున రెండు గుంపులలో గుర్తించబడుతుంది అని అనేకమంది వ్యాఖ్యానకర్తలు గ్రహించారు: ఒకటవ దినము నుండి మూడవ దినము మరియు నాలుగవ దినము నుండి ఆరవ దినము. ఈ దినముల గుంపుల మధ్య ఉన్న అనుబంధములు అనేక విధములుగా వర్ణించబడ్డాయి, మరియు వీటిలో అనేక అనుసంధానములు ఉన్నాయి.

ఆది. 1:2లో భూమి యొక్క వర్ణనల ఆధారంగా మనము ఈ పద్ధతులను సులువుగా అర్థము చేసుకోవచ్చు. భూమి నిరాకారముగాను శూన్యముగాను లేక టోహు వబోహు (*תֹהוּ וָבֹהוּ*) గాను ఉన్నదని మోషే పలికిన మాటను మీరు జ్ఞాపకము చేసుకొనవచ్చు. మూడు దినముల రెండు గుంపుల యొక్క ప్రాముఖ్యతను వివరించుటకు ఈ పదములను మనము ఉపయోగించవచ్చు.

ఒక ప్రక్క, మొదటి మూడు దినములలో, భూమి “నిరాకారము”గా ఉన్నది అను విషయమును దేవుడు సరిచేసాడు. అనగా, ఒక ప్రాంతమును మరొక ప్రాంతము నుండి వేరుచేయుట ద్వారా మరియు ఆయన సృష్టిలో గోళములను లేక ప్రాంతములను రచించుట ద్వారా ఆయన తన సృష్టికి ఒక ఆకారమును తెచ్చాడు. మరొక ప్రక్క, ఆఖరి మూడు దినములలో, గజిబిజిగల లోకము “ఖాళి”గా లేక “శూన్యము”గా ఉన్నదను సత్యముతో దేవుడు వ్యవహరించాడు. తాను సృష్టించిన ప్రాంతములను నివాసవాసులతో నింపుట దీనికి దేవుడు అందించిన పరిష్కారము.

మొదటి మూడు దినములను గూర్చి ఆలోచన చేయండి. మొదటి దినమున, దేవుడు పగలును రాత్రి నుండి వేరుపరచాడు. సూర్యుడు లేక మునుపే, చీకటి, అగాధముగల లోకములోని చీకటి మీద దేవుడు వెలుగును ప్రకాశింపజేశాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

రెండవ దినమున, భూమికి పైన ఒక పరదాను లేక విశాలమును ఉంచి పైన జలములను క్రింది జలములను దేవుడు వేరుపరచాడు. ఈ దైవిక కార్యము భూమి మీద ఉన్న నీటిని ఆకాశములో ఉన్న చెమ్మతో వేరుపరచి నేడు మనము మన గోళము యొక్క వాతావరణమను పిలచుదానిని కలిగించింది.

మూడవ దినమున, దేవుడు ఆరిన నేలను సముద్రము నుండి వేరుపరచాడు. సముద్రములను భూమి మీద ఒక భాగమునకు చేర్చగా ఆరిన నేల ప్రత్యక్షమైయ్యింది. ఆరిన నేల మీద మొక్కలు మొలుచుట ఆరంభమైయ్యింది. కాబట్టి మొదటి మూడు దినములలో దేవుడు నిరాకారమైన లోకములోనికి ఆకారమును తెచ్చాడు. ఆయన వెలుగు చీకటులను, పై జలములను మరియు క్రింది జలములను వేరుపరచు ఆకాశమును, భూమి మీద ఆరిన నేలను స్థాపించాడు.

మోషే నివేదిక ప్రకారం, మొదటి మూడు రోజులలో ప్రాంతములను సృష్టించుట ద్వారా దేవుడు భూమి యొక్క నిరాకార స్థితిని సరిచేసిన తరువాత, ఈ ప్రాంతములలో జీవులను సృజించుట ద్వారా ఆఖరి మూడు దినములలో భూమి యొక్క శూన్యతను సరిచేశాడు. నాల్గవ దినమున మొదటి దినమున ఆయన సృజించిన వెలుగు చీకటులను నింపుటకు దేవుడు ఆకాశములో సూర్యుని, చంద్రుని, మరియు నక్షత్రములను సృజించాడు. పగలును రాత్రిని యేలుటకు మరియు వాటిని వేరుగా ఉంచుటకు ఈ ఆకాశ పదార్థములను ఆయన అమర్చాడు.

ఐదవ దినమున, దేవుడు గాలిలో ఎగురు పక్షులను మరియు సముద్రములో నివసించు సముద్ర జీవులను సృజించాడు. ఈ జీవులు రెండవ దినమున సృజించబడిన పై జలములను మరియు క్రింది జలములను నింపాయి.

చివరిగా, ఆరవ దినమున దేవుడు జంతువులను మరియు మానవులను ఆరిన నేల మీద ఉంచాడు. మూడవ దినమున దేవుడు సముద్రములో నుండి వేరు చేసిన ఆరిన నేలను ఈ జీవరాశులు నింపాయి. మోషే సృష్టి అంతటిని ఈ ప్రాంతములు మరియు వాటిలోని జీవరాశులలోనికి సేకరించాడు. ఒక్క మాటలో, చీకటి గజిబిజి లోకమునకు అమోఘమైన క్రమమును తెచ్చుట కొరకు దేవుడు ఆరు దినములను వెచ్చించాడు. ఆయన కార్యము ఎంత అద్భుతముగా ఉన్నదంటే, దేవుడు ఆరుసార్లు ఇలా సెలవిచ్చాడు:

> **"అది మంచిది" (ఆది. 1:4, 10, 12, 18, 21, 25).**

మరియు మానవాళిని ఆరిన నేల మీద ఉంచిన తరువాత ఆయన ఇలా అన్నాడు:

> **"అది చాలా మంచిది" (ఆది. 1:31).**

తాను చేసినదానిని బట్టి దేవుడు బహుగా సంతోషించాడు అని మోషే చాలా స్పష్టముగా తెలియజేశాడు. కాబట్టి ఆది. 1:1-2:3కు ఎంతో ఉద్దేశపూర్వకమైన, సంక్లిష్టమైన నిర్మాణము ఉన్నట్లు మనము చూడవచ్చు. లోకము గజిబిజిగా ఉన్నది మరియు దేవుడు దాని మీద సంచరించబోవుచున్నాడు అని సెలవిస్తూ ఈ వాక్య భాగము ఆరంభమవుతుంది. ఆరు దినముల పాటు దేవుడు గజిబిజియైన లోకమునకు క్రమమును ఆదేశించాడు. ఫలితముగా, ఏడవ దినమున లోకమునకు ఆయన తెచ్చిన ఆదర్శపూర్వకమైన క్రమమును బట్టి దేవుడు ఆనందించాడు, మరియు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఆయన తన విశ్రాంతి దిన విశ్రాంతిని ఆస్వాదించాడు. ఆది. 1:1-2:3 యొక్క సాహిత్య నిర్మాణమును మనము చూశాము కాబట్టి, ఈ వాక్య భాగము యొక్క వాస్తవిక అర్థము ఏ విధంగా తెలియపరచబడిందో చూచుటకు మనము సిద్ధముగా ఉన్నాము.

## వాస్తవిక అర్థము

అవి దేవుడు స్థాపించిన ఆరంభ ప్రపంచ చరిత్రకు అనుగుణంగా ఉన్నాయని చూపుతూ ఇశ్రాయేలు యొక్క నిర్గమమును మరియు స్వాధీనపరచుకొనుటను నిర్ధారించుటకు మోషే యొక్క ప్రాచీన చరిత్ర ముఖ్యముగా ఇవ్వబడినదని మనము ఇంతకు ముందే చూశాము. ఈ సాధారణ ఉద్దేశ్యము 1:1-2:3లోని కథనములో ఏ విధముగా అగుపడింది? మోషే ఇశ్రాయేలులో చేసిన పరిచర్యను సృష్టి వృత్తాంతముతో ఎలా అనుబంధపరచాడు?

ఆది. 1:1-2:3లోని మూడు ముఖ్య భాగములను మరొక సారి చూస్తూ మోషే దీనిని ఏ విధంగా చేశాడో చూద్దాము. మొదటిగా, మనము చీకటి గజిబిజి లోకమును చూద్దాము. తరువాత మనము చివరి భాగమైన లోకమును ఆదర్శపూర్వకముగా ఆదేశించుటను చూద్దాము. మరియు చివరిగా, దేవుడు లోకమును ఆదేశించిన లేఖన భాగములోని మధ్య భాగమునకు మనము తిరిగి వద్దాము. మొదటిగా, 1:1-2లోని చీకటి గజిబిజి లోకమును చూద్దాము.

### చీకటి గజిబిజి లోకము

మన ఉద్దేశ్యముల కొరకు, 2వ వచనములో పరిచయం చేయబడిన నాటకీయ ఉద్రిక్తత ఆదికాండములోని మొదటి రెండు వచనముల యొక్క అత్యంత ప్రాముఖ్యమైన లక్షణముగా ఉన్నది. గజిబిజి లోకము మరియు పరిశుద్ధాత్మ మధ్య ఉండిన ఈ నాటకీయ ఉద్రిక్తతను మోషే వర్ణించిన విధానము ఆయన కేవలం సృష్టి గూర్చి మాత్రమే వ్రాయుటలేదుగాని, ఇశ్రాయేలు యొక్క నిర్గమమును గూర్చి కూడా వ్రాశాడని స్పష్టము చేస్తుంది.

ఒక వైపున, ఆది. 1:2లో మోషే భూమిని “నిరాకారము” లేక టోహు అని వర్ణించిన విషయమును మీరు జ్ఞాపకము చేసుకోవచ్చు. మరొక వైపున, అతడు దేవుని ఆత్మను “అల్లాడుచున్న,” లేక హెబ్రీలో, మెరాచెఫెట్ అని వర్ణించాడు. ఆదికాండములోని ఈ నాటకీయమైన చిత్రమును మోషే పేర్కొన్న వాక్య భాగమును చూచినప్పుడు ఈ సన్నివేశము యొక్క ప్రాముఖ్యత స్పష్టమవుతుంది. ద్వితీ. 32:10-12లో ఇశ్రాయేలు యొక్క నిర్గమము మరియు సృష్టి వృత్తాంతమునకు మధ్య అనుబంధము వైపుకు దృష్టిని ఆకర్షించుటకు మోషే ఆది. 1:2లోని పదజాలమును ఉపయోగించాడు. ఈ వచనములలో అతడు ఏమి చెబుతున్నాడో వినండి:

> అరణ్యప్రదేశములోను భీకరధ్వనిగల పాడైన యెడారిలోను వాని కనుగొని ఆవరించి పరామర్శించి తన కనుపాపను వలె వాని కాపాడెను. పక్షిరాజు తన గూడు రేపి తన



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> పిల్లలపైని అల్లాడుచు రెక్కలు చాపుకొని వాటిని పట్టుకొని తన రెక్కల మీద వాటిని మోయునట్లు యెహోవా వానిని నడిపించెను. యెహోవా మాత్రము వాని నడిపించెను అన్యులయొక్క దేవుళ్లలో ఏ దేవుడును ఆయనతో కూడ ఉండలేదు (ద్వితీ. 32:10-12).

ఈ వచనములు ప్రాముఖ్యమైనవి ఎందుకంటే మోషే రచనలన్నిటిలో "నిరాకారము" మరియు "అల్లాడుట" అను పదములను ఇక్కడ మాత్రమే అతడు మరొకసారి ఉపయోగించాడు. 10వ వచనములో, "ఎడారి" అని అనువదించబడిన హెబ్రీ పదము *టోహు*, ఇదే పదము ఆది. 1:2లో "నిరాకారము" అని అనువదించబడింది. 11వ వచనములో, "అల్లాడుచు" అని అనువదించబడిన పదమైన *మెరాచెఫెట్*, ఆది. 1:2లో దేవుని ఆత్మ అగాధము మీద "అల్లాడుచుండెను" అను సందర్భములో కూడా ఉపయోగించబడెను. ఆది. 1తో దానిని బలముగా అనుబంధపరచుటకు మోషే ఈ రెండు పదములను ద్వితీ. 32లో ఉపయోగించాడు. అయితే ఈ పదముల యొక్క ఉపయోగము మాత్రమే ఈ అనుబంధమును ఎలా కలిగించింది? ద్వితీ. 32లో "ఎడారి" మరియు "అల్లాడుచు" అను పదముల యొక్క అర్థము ఏమిటి? మొదటి స్థానములో, "ఎడారి" అను పదమును మోషే ఐగుప్తుకు అనువర్తించాడు. 32:10లో మనము ఈ మాటలను చదువుతాము:

> అరణ్యప్రదేశములోను భీకరధ్వనిగల పాడైన యెడారిలోను [యెహోవా] వాని కనుగొని (ద్వితీ. 32:10).

రెండవ స్థానములో, "అల్లాడుచు" అను పదమును మోషే తాను దేశమును వాగ్దాన భూమి వైపుకు నడిపించుచుండగా అగ్ని స్తంభముగా ఇశ్రాయేలుతో ఉన్న దేవుని సన్నిధి కొరకు ఉపయోగించాడు. 32:10-11లో ఈ మాటలను మనము చదువుతాము:

> తన కనుపాపను వలె వాని కాపాడెను. పక్షిరాజు తన గూడు రేపి తన పిల్లలపైని అల్లాడుచు ... వానిని నడిపించెను (ద్వితీ. 32:10-11).

అనేక విధాలుగా, ద్వితీ. 32:10-12ను మనము మోషే వ్రాసిన ఆది. 1:2కు తాను స్వయంగా ఇచ్చిన వ్యాఖ్యానముగా పరిగణించవచ్చు. ఆదికాండము యొక్క మొదటి అధ్యాయమును వ్రాయుచుండగా అతడు కలిగియుండిన ఉద్దేశములోనికి ఇది మనకు మెళకువను కలుగజేస్తుంది. సృష్టి మరియు ఐగుప్తు నుండి ఇశ్రాయేలు యొక్క విమోచనకు మధ్య సమాంతరతను మోషే చూశాడని గ్రహించుటకు ద్వితీ. 32 సహాయం చేస్తుంది. సృష్టి మరియు ఐగుప్తు నుండి ఇశ్రాయేలు యొక్క విమోచన రెండింటిలో గజిబిజి గల, నివాస యోగ్యముకాని లోకములు ఉన్నాయని మోషే వ్రాశాడు. దేవుడు వాస్తవిక గజిబిజి లోకములోనికి అల్లాడుచు సంచరించాడని, అలాగే ఐగుప్తు నుండి ఇశ్రాయేలును విమోచించినప్పుడు కూడా ఆయన ఇశ్రాయేలు మీద అల్లాడుచు సంచరించాడు అని మోషే వ్రాశాడు. సృష్టి మరియు నిర్గమము మధ్య ఉన్న సారూప్యతలలో నుండి, సృష్టిని గూర్చి ఇశ్రాయేలుకు తెలియజేయుట కొరకు మాత్రమే మోషే చీకటి గజిబిజి లోకమును గూర్చి వ్రాయలేదని మనము చూడవచ్చు; అతడు సృష్టిలో దేవుని కార్యమును ఒక మాదిరిగాను, ప్రతీకగాను, లేక రూపకముగాను ప్రస్తుతించాడు,



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మరియు అది ఆ దినమున దేవుడు ఇశ్రాయేలు కొరకు ఏమి చేయుచున్నాడో వివరించింది. సృష్టిలో దేవుని యొక్క వాస్తవిక కార్యమును గూర్చి మోషే వ్రాసినప్పుడు, ఐగుప్తులో నుండి బయటకు తనను వెంబడించి వారు పొరపాటు చేయలేదని తన పాఠకులకు చూపుటకు మోషే ఇలా చేశాడు. బదులుగా, ఐగుప్తులో నుండి వారి విమోచన దేవుడు చేసిన అద్భుత కార్యమని సృష్టి వృత్తాంతము రుజువు చేస్తుంది. ఇశ్రాయేలును ఐగుప్తు గజిబిజిలో నుండి విమోచించుట ద్వారా ఆయన ఆరంభములో చేసినట్లు దేవుడు లోకమును పునః-ఆదేశిస్తున్నాడు. ఆయన ఆదియందు సృష్టి మీద అల్లాడుచుండినట్లు దేవుడు ఇప్పుడు ఇశ్రాయేలు మీద అల్లాడుచుండెను. ఐగుప్తు నుండి నిర్గమము పొరపాటు కాదు గాని, అది తనకు నచ్చిన క్రమమును లోకమునకు తిరిగి తెచ్చుటకు దేవుడు చేసిన కార్యము. ఒక మాటలో, ఐగుప్తు నుండి ఇశ్రాయేలు యొక్క విమోచన పునః-సృష్టి కంటే తక్కువేమి కాదు.

ఆదికాండము 1వ అధ్యాయము యొక్క ఆరంభ వచనములు మరియు ఇశ్రాయేలు యొక్క నిర్గమన అనుభవము మధ్య ఉన్న సారూప్యతలను దృష్టిలో ఉంచుకొని, ఆఖరి భాగము, అనగా 2:1-3లోని ఆదర్శపూర్వకముగా ఆదేశించబడిన లోకమును, చూచుచుండగా ఈ దృష్టికోణము నిర్ధారించబడుటను మనము చూడవచ్చు.

## ఆదర్శపూర్వక లోకము

దేవుడు విశ్రాంతి తీసుకొనుటతో సృష్టి వృత్తాంతము ముగియుటను మీరు చూడవచ్చు. ఆది. 2:2-3లో "విశ్రాంతి" కొరకు ఉపయోగించిన హెబ్రీ పదము షబ్బాత్ (*שָׁבַת*), లేక మన మాటలలో, "సబ్బాతు." మరియు ఈ పదజాలము సృష్టి వృత్తాంతమును ఇశ్రాయేలు యొక్క నిర్గమముతో మరొక విధముగా కలుపుతుంది.

మోషే ధర్మశాస్త్రము ప్రకారం తాము అనుభవించబోవు విశ్రాంతి దిన ఆచారములను సంబోధించుట కొరకు మోషే మరియు ఇశ్రాయేలీయులు ప్రధానముగా షబ్బాత్ అను పదమును ఉపయోగించారు. వాస్తవానికి, నిర్గమకాండము 20లో ఇవ్వబడిన పది ఆజ్ఞలలో, ఆది. 2లో దేవుడు చేసిన దానికి ప్రతిస్పందనగా ఇశ్రాయేలు ప్రజలు విశ్రాంతి దినమును ఆచరించాలని మోషే వివరించాడు.

> **విశ్రాంతిదినమును పరిశుద్ధముగా ఆచరించుటకు జ్ఞాపక ముంచుకొనుము ... ఆరు దినములలో యెహోవా ఆకాశమును భూమియు సముద్రమును వాటిలోని సమస్తమును సృజించి, యేడవ దినమున విశ్రమించెను (నిర్గమ. 20:8-11).**

దేవుడు ఏడవ దినమున విశ్రాంతి తీసుకున్నాడని ఇశ్రాయేలు ప్రజలు ఆదికాండములో వినినప్పుడు, వారు ఆదికాండములోని కథనమును తమ సొంత విశ్రాంతి దిన ఆచారములతో మరియు పది ఆజ్ఞలతో అనుబంధపరచకుండా ఉండలేకపోయారు. ఇశ్రాయేలీయులు కొంత వరకు అరణ్యములో విశ్రాంతి దినమును ఆచరించినప్పటికీ, విశ్రాంతి దిన ఆరాధన సంపూర్ణమైన స్థాయిలో వాగ్దాన భూమిలో మాత్రమే జరుగగలదు అని గుర్తించుట కూడా చాలా ప్రాముఖ్యమైన విషయము. నిర్గమ. 20:8-11 ప్రకారం ఇశ్రాయేలీయులు వారమునకు ఒకసారి విశ్రాంతి దినమును ఆచరించవలసియుండెను. అంతేగాక వారు ఇతర పరిశుద్ధ దినములను లేక సబ్బాతులను ఆచరించవలసియుండెను. ఉదాహరణకు, ప్రతి



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఏడవ సంవత్సరమున భూమిని సాగు చేయకుండా విడచి వారు విశ్రాంతి వత్సరమును ఆచరించవలెనని లేవీ. 25లో మనము చదువుతాము. ఇశ్రాయేలు ప్రజలు యాభైవ సంవత్సరమును గొప్ప హిత వత్సరముగా ఆచరించవలసియుండెను, ఆ సంవత్సరములో అప్పులన్నీ క్షమించబడాలి మరియు కుటుంబములన్నీ తమ సొంత వాస్తవిక భూస్వాస్థ్యములను తిరిగిపొందుకోవాలి. మోషే ధర్మశాస్త్రములో, విశ్రాంతి దినమును ఆచరించునప్పుడు దేవునికి చేయు సంపూర్ణమైన ఆరాధన ఇశ్రాయేలీయులు అరణ్యములో సంచరించుచుండగా ఆచరించిన ప్రతిదాని కంటే ఎంతో క్లిష్టమైనదిగా ఉండెను. ఎందుకంటే ఇశ్రాయేలు దేశములోనికి ప్రవేశించిన తరువాత మాత్రమే విశ్రాంతి దినమును సంపూర్ణముగా ఆచరించుట సాధ్యమైయ్యేది, మోషే కనానును గూర్చి "విశ్రాంతి"ని ఇచ్చు భూమి, లేక "విశ్రమించు స్థలము," అని మాట్లాడుతూ నుఆక్ (*נוּחַ*) లేక మెనుఆక్ (*מְנוּחָה*) అను హెబ్రీ పదములను ఉపయోగించాడు, ఇవి చాలాసార్లు షబ్బాత్ (సబ్బాతు)కు దగ్గర సంబంధము కలిగినవిగా ఉన్నవి. అనేక స్థలములలో, మోషే వాగ్దాన భూమిని ఇశ్రాయేలు యొక్క విశ్రమ స్థలముగా వర్ణించాడు, అక్కడ దేశము దేవుని ధర్మశాస్త్రమునకు అనుగుణంగా తుదకు ఆరాధనను చేస్తుంది. ఉదాహరణకు, ద్వితీ. 12:10-11లో మనము ఈ మాటలను చదువుతాము:

> మీరు యొర్దాను దాటి మీ దేవుడైన యెహోవా మీకు స్వాస్థ్యముగా ఇచ్చుచున్న దేశమున నివాసులైన తరువాత ఆయన మీ చుట్టునుండు శత్రువులందరు లేకుండ మీకు విశ్రాంతి కలుగజేసినందున మీరు నెమ్మది పొందునప్పుడు నేను మికాజ్ఞాపించు సమస్తమును, అనగా మీ దహన బలులను మీ బలులను మీ దశమ భాగములను ప్రతిష్ఠితములుగా మీరు చేయు నైవేద్యములను మీరు యెహోవాకు మ్రొక్కుకొను మీ శ్రేష్ఠమైన మ్రొక్కుబళ్లను మీ దేవుడైన యెహోవా తన నామమునకు నివాసస్థానముగా ఏర్పరచుకొను స్థలమునకే మీరు తీసికొనిరావలెను (ద్వితీ. 12:10-11).

సబ్బాతు యొక్క సంపూర్ణ ఆచరణ — దేవుని ఆరాధించుట — ఇశ్రాయేలు విశ్రాంతిగల దేశములోనికి ప్రవేశించిన తరువాత మాత్రమే జరుగుతుంది అని ఈ లేఖన భాగములో మనము చూస్తాము. మోషేకు, విశ్రాంతి దినము అనగా మౌనముగా ఆరాధన చేయుటకు వ్యక్తులు మరియు కుటుంబములు ఒక దినమును కేటాయించుట మాత్రమే కాదు. దేవుడు తన నామమునుంచిన విశేషమైన స్థలములో ఆరాధించుచు, వేడుక చేసుకొనుచు విశ్రాంతి గల భూమిలో నివసించుటను గూర్చి మోషే కలిగియుండిన దర్శనమునకు సబ్బాతు కేంద్ర పరిమాణముగా ఉండెను. ఇందు వలననే కీర్తనలు 95:11లో కనాను దేశమునకు వెళ్లుట నుండి తిరస్కరించబడినవారిని గూర్చి దేవుడు ఈ విధంగా సెలవిచ్చాడు:

> కావున నేను కోపించి వీరెన్నడును నా విశ్రాంతిలో ప్రవేశింపకూడదని ప్రమాణము చేసితిని (కీర్తనలు 95:11).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

విశ్రాంతి దినము మరియు వాగ్దాన దేశములో దేవుని యొక్క సంపూర్ణ జాతీయ ఆరాధనకు మధ్యగల దగ్గర సంబంధము దేవుడు సబ్బాతు విశ్రాంతిని తీసుకొనుటతో మోషే సృష్టిని గూర్చిన తన కథనమును ఎందుకు ముగించాడో వివరిస్తుంది. దేవుడు భూమిని గజిబిజిలో నుండి విశ్రాంతిలోనికి నడిపించిన విధముగానే, ఆయన ఇశ్రాయేలును ఐగుప్తులోని గజిబిజిలో నుండి వాగ్దాన దేశములోని విశ్రాంతి లక్ష్యము వైపుకు నడుపుచున్నాడని మోషే ఇశ్రాయేలీయులకు వివరించాడు. మోషే ఇశ్రాయేలు ప్రజలను విశ్రాంతిలోనికి, కనాను దేశములోనికి నడిపించుచుండెను. మరియు మోషే యొక్క ప్రణాళికను వ్యతిరేకించినవారు కేవలం ఒక మానవ ప్రణాళికను మాత్రమే వ్యతిరేకించలేదు. వాస్తవానికి, తన ప్రజలను విశ్వము యొక్క ఆదర్శపూర్వకమైన నిర్మాణములలోనికి నడిపించుచున్న దేవుని యొక్క కార్యములను వారు వ్యతిరేకించారు. ఐగుప్తును విడచి వాగ్దాన భూమిలోనికి ప్రవేశించుట సృష్టి కొరకు దేవుడు కలిగియుండిన సంపూర్ణమైన ప్రణాళిక కొరకు సిద్ధపడుట కంటే ఏ మాత్రము తక్కువ కాదు. గజిబిజి గల ఆరంభము మరియు సృష్టి వృత్తాంతము యొక్క విశ్రాంతి ముగింపు మోషే ద్వారా ఇశ్రాయేలు కొరకు దేవుడు చేయుచున్న కార్యమును ఎలా వివరించినవో చూశాము కాబట్టి, ఆది. 1:3-31లో ఆదేశ దినములు అను మధ్య భాగములోని మూలకములను మనము క్లుప్తంగా పరిశీలన చేయాలి. సృష్టి దినములను మోషే తన పరిచర్యతో ఎలా అనుసంధానం చేశాడు?

## ఆరు దినముల ఆదేశములు

సృష్టి దినములకు మరియు ఇశ్రాయేలు యొక్క నిర్గమమునకు మధ్య అనేక అనుసంధానాలు ఉన్నాయి, కాని మనము వాటిలో రెంటిని మాత్రమే చూద్దాము: మొదటిగా, ఐగుప్తు నుండి విమోచనతో సంబంధములు, మరియు రెండవదిగా, వాగ్దాన దేశమును స్వాధీనపరచుకొను లక్ష్యము.

### ఐగుప్తు నుండి విమోచన

మొదటి స్థానములో, ఇశ్రాయేలును ఐగుప్తు నుండి విమోచించుట ద్వారా, ఆదికాండము 1లో సృష్టిని ఆదేశించినప్పుడు కనుపరచిన శక్తినే దేవుడు మరలా కనుపరచాడు. చిత్రమునకు ఒక వైపున, ఐగుప్తీయుల మీద తెగుళ్లను పంపుట ద్వారా దేవుడు సృష్టి యొక్క క్రమమును తలక్రిందులు చేశాడు. ఉదాహరణకు, ఆదియందు నీరు జీవముతో ఉప్పొంగియుండుటకు భిన్నముగా, ఐగుప్తులోని నీటిని దేవుడు రక్తముగా మార్చినప్పుడు అవి మరణాంతకమై చేపలను చంపాయి. దేవుడు ఆదియందు ఆదేశించినట్లు మానవులు జీవరాశులను యేలుటకు భిన్నముగా, కప్పలు, ఈగలు, పురుగులు మరియు మిడతలు ఐగుప్తీయులను పాలించాయి. సృష్టియందు చీకటి మరియు వెలుగుకు మధ్య జరిగిన విభజన దినమందు కూడా ఐగుప్తు దేశమును చీకటి కమ్ముటతో తారుమారు అయ్యింది. మరియు నేల మొక్కలను మొలిపించుటకు బదులుగా, వడగండ్లు, అగ్ని మరియు మిడతలు ఐగుప్తులోని పంటనంతటిని నాశనం చేశాయి. ఫలించి అభివృద్ధి చెందుటకు బదులుగా, ఐగుప్తు పశువులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో మరణించారు. ఇవి మరియు అనేక ఇతర విధాలుగా, ఐగుప్తు మీదికి వచ్చిన శాపములు ఆదికాండము 1లో దేవుడు మొదటి ఆరు దినములలో స్థాపించిన క్రమమును తారుమారు చేశాయి. తెగుళ్ల కాలములో, ఐగుప్తు దేశము నిజముగా ఆదిమ గజిబిజిలోనికి దిగజారి పోయింది. కాబట్టి

దానిని నిరాకారము, చెడిపోయిన ఎడారి అని పిలుస్తూ దానిని విడచి వెళ్లుటకు మోషే ఇశ్రాయేలు ప్రజలను సేకరించుట ఆశ్చర్యము కలిగించదు. ఐగుప్తులో జీవనము మంచిదిగా ఉండెను అని నమ్మిన ప్రతి ఇశ్రాయేలీయుడు మోషే యొక్క సృష్టి వృత్తాంతమును జ్ఞాపకము చేసుకోవాలి. ఐగుప్తులో వారి అనుభవము ఐగుప్తీయులు తమ దేశమును గూర్చి ఆలోచించిన విధానమునకు పూర్తిగా భిన్నమైనదిగా ఉండెను. తమ దేశము దేవతల ద్వారా దీవించబడింది అని ఐగుప్తీయులు నమ్మారు, అంతేగాక కొందరు ఇశ్రాయేలీయులు కూడా దీనిని నమ్మినట్లు అనిపిస్తుంది. అయితే ఐగుప్తు దేవుడు ఆదర్శపూర్వకముగా ఆదేశించిన లోకమునకు వ్యతిరేకముగా ఉన్నదని మోషే స్పష్టము చేశాడు. ఐగుప్తుతో ఈ భిన్నత్వము స్పష్టముగా ఉన్నప్పటికీ, సృష్టి యొక్క ఆరు దినములు ఐగుప్తు నుండి విమోచనతో కూడా అనుకూలమైన అనుబంధమును కలిగియున్నవి. తమ దేశము ఆదిమ గజిబిజిలోనికి దిగజారిపోవుటను ఐగుప్తీయులు చూడగా, సృష్టి యొక్క ఆరు దినములను పోలిన విధముగా తమకు అనుకూలమైన విధానములలో దేవుడు లోకమును ఆదేశించినట్లు ఇశ్రాయేలీయులు చూశారు. వారి నీరు తాజాగాను జీవమునిచ్చునవిగాను ఉండెను. వారి పాళెములలోనికి కప్పలు మరియు మిడతలు రాలేదు. ఐగుప్తీయులు చీకటిలో ఇబ్బందిపడుచుండగా వారు వెలుగును ఆస్వాదించారు. ఇశ్రాయేలీయుల పొలములు మంచి ఫలములనిచ్చాయి. వారి పశువులు భద్రపరచబడ్డాయి, మరియు ఐగుప్తులో ఇశ్రాయేలీయులు ఫలించి అభివృద్ధి చెందారు. దీని కంటే ఎక్కువగా, సృష్టి మీద తాను కలిగియున్న నియంత్రణకు అద్భుతమైన, నాటకీయమైన ప్రదర్శనగా, సృష్టి యొక్క మూడవ దినమున సంభవించినట్లే దేవుడు యెర్ర సముద్రమును నిలిపి ఇశ్రాయేలీయుల ఎదుట ఆరిన నేలను ప్రత్యక్షపరచాడు. ఇశ్రాయేలు పక్షమున దేవుడు చేసిన ప్రాకృతిక అద్భుతాలు మునుపెన్నడు జరగనివి కావు. అనేక విధాలుగా, ఆది. 1 దినములలో దేవుడు లోకమును ఆదేశించిన మార్గములను అవి జ్ఞాపకము చేస్తాయి. ఆదికాండము 1లో దేవుడు భూమిని ఆదేశించిన విధానమునకు మరియు ఐగుప్తు నుండి ఆయన ఇశ్రాయేలును విమోచించిన విధానమునకు మధ్య ఉన్న ఈ అనుసంధానములు, దేవుడు వారి పక్షమున చేసిన కార్యము ఆయన చేసిన సృష్టి కార్యమును పోలియున్నదని మోషే యొక్క పాఠకులకు తెలియజేశాయి. ఐగుప్తు నుండి వారి యొక్క నిర్గమములో, దేవుడు ఆదియందు చేసినట్లు లోకమును పునఃరూపించాడు. ఐగుప్తు నుండి విమోచన సృష్టి దినములను మాత్రమే జ్ఞాపకము చేసుకొనదుగాని, ఆదియందు దేవుడు స్థాపించిన క్రమము కనాను దేశములో జీవనము కొరకు కూడా ఎదురుచూసింది.

### కనానును స్వాధీనం చేసుకొనుట

ఇశ్రాయేలు వాగ్దాన భూమిని చేరుకున్నప్పుడు, సారము మరియు ఆనందముతో ప్రకృతి మరొకసారి క్రమపరచబడుతుంది. ఇందువలననే దేవుడు కనాను దేశమును పాలు తేనెలు ప్రవహించు దేశము అని పిలచాడు. దీనితో పాటు, వాగ్దాన దేశములో, ఆరవ దినమున స్థాపించబడిన విధముగా ఇశ్రాయేలీయులు దేవుని స్వరూపములుగా సరియైన స్థానమును తీసుకుంటారు. ప్రత్యేకముగా ఆది. 1:28లో దేవుడు మానవ జాతితో చెప్పిన ఈ మాటలను గమనించండి:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> దేవుడు వారిని ఆశీర్వదించెను; ఎట్లనగా మీరు ఫలించి అభివృద్ధిపొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి; సముద్రపు చేపలను ఆకాశ పక్షులను భూమిమీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని దేవుడు వారితో చెప్పెను (ఆది. 1:28).

ఇశ్రాయేలు ఈ ఆశీర్వాదములో కొంత భాగమును ఐగుప్తులో అనుభవించినప్పటికీ, కనాను దేశములో దేవుడు ఈ ఘనతను ఇశ్రాయేలుకు మరి ఎక్కువ స్థాయిలో ఇవ్వబోవుచుండెను. మోషే నాయకత్వములో, సృష్టిలో ఈ ఆదర్శపూర్వకమైన స్థానమును నెరవేర్చు స్థలము వైపుకు ఇశ్రాయేలీయులు ప్రయాణము చేయుచుండెను. ఇశ్రాయేలు దేశములో ఉన్న నమ్మకమైన ఇశ్రాయేలీయులకు ఏమి జరుగుతుందని దేవుడు వాగ్దానము చేశాడో లేవీ. 26:9లో ఒకసారి వినండి:

> ఏలయనగా నేను మిమ్మును కటాక్షించి మీకు సంతానమిచ్చి మిమ్మును విస్తరింపచేసి మీతో నేను చేసిన నిబంధనను స్థాపించెదను (లేవీ. 26:9).

ఇక్కడ ఆది. 1:28 యొక్క ఆపాదన స్పష్టముగా ఉన్నది. ఆది. 1:28లో, "మీరు ఫలించి అభివృద్ధి పొంది" అని దేవుడు సెలవిచ్చాడు. వారిని ఫలింపజేసి దేశములో వారి సంఖ్యను విస్తరింపజేస్తానని లేవీ. 26:9లో ఆయన సెలవిచ్చాడు. కనాను దేశము దేవుడు ఆదియందు ఆదేశించిన అద్భుతమైన లోకమును పోలియుంటుంది. దేవుని స్వరూపము భూమి మీద దాని యొక్క వాస్తవిక పాత్రను నెరవేర్చు ప్రాకృతిక సామరస్యముగల స్థలముగా కనాను ఉంటుంది. మోషే దినములలోని ఇశ్రాయేలు అనుభవముతో సృష్టి యొక్క ఆరు దినములను అనుబంధపరచు కొన్ని విధానములను మాత్రమే మనము చూశాము. మొదటి ఆరు దినములలో దేవుడు విశ్వమును ఆదేశించుటను గూర్చి మోషే ఇచ్చిన నివేదిక కేవలం ఆదియందు జరిగిన కార్యముల యొక్క నివేదిక మాత్రమే కాదు అని ఈ ఉదాహరణలో నుండి మనము చూస్తాము. తన ఇశ్రాయేలీయ పాఠకులు తమ సొంత జీవితములలో జరుగు సన్నివేశములను స్పష్టముగా చూచు విధములలో ఆయన సృష్టి యొక్క ఆరు దినములను వర్ణించాడు. ప్రకృతిని కొన్ని మార్గములలో ఆదేశించుట ద్వారా దేవుడు విశ్వమును గజిబిజిలో నుండి **విశ్రాంతి**లోనికి నడిపిన విధముగానే, వారి పక్షమున లోకమును పునఃఆదేశించుట ద్వారా దేవుడు ఇశ్రాయేలును ఐగుప్తులోని గజిబిజిలో నుండి కనానులోని **సబ్బాతు** విశ్రాంతిలోనికి నడిపించాడు. లోకము యొక్క సృష్టిని గూర్చి మోషే ఇశ్రాయేలీయులకు చెప్పినప్పుడు వారి యొక్క స్పందనను మనము ఊహించవచ్చు. వారి జీవితములో జరుగు విషయములు అనుకోకుండా జరుగుట లేదని వారు గుర్తించియుంటారు. వారిని ఐగుప్తులో నుండి విమోచించి కనానుకు తీసుకొని వెళ్లుట ద్వారా, విశ్వములో ఆదర్శవంతమైన క్రమమును తెచ్చుటకు ఆయన ఆదియందు చేసిన విధముగానే దేవుడు లోకములో సంచరించాడు. ఇశ్రాయేలు యొక్క రక్షణ పునః-సృష్టి అయ్యున్నది, మరియు వారు పునః-సృష్టి యొక్క మరి ఉన్నతమైన అనుభవములలోనికి మోషేను అనుసరించవలసియుండెను. ఆది. 1:1-2:3 యొక్క వాస్తవిక అర్థమును మనము చూశాము కాబట్టి, మన ఆఖరి అంశమైన, సృష్టి కథనము యొక్క ఆధునిక అనువర్తనను చూచుటకు సిద్ధముగా ఉన్నాము. ఈ వాక్యభాగమును అనువర్తించుట ద్వారా, ఈ వాక్య భాగములోని అంశములను క్రొత్త నిబంధన వివరించిన విధానములను మనము క్షుణ్ణంగా పరిశీలించుదాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# ఆధునిక అనువర్తన

దేవుడు లోకమును సృష్టించుటను గూర్చి చెప్పుటకు క్రొత్త నిబంధన రచయితలు ఆదికాండము 1 మీద బహుగా ఆధారపడ్డారు. వారు మోషే వృత్తాంతము యొక్క విశ్వసనీయతను నమ్మినట్లు ప్రతి విధమైన సూచనను ఇచ్చారు. అయినను, ఈ వాస్తవము ఎంత నిజమైనదైనా, ఈ పాఠంలో మేము తెలియజేసినట్లు మోషే యొక్క ముఖ్య ఉద్దేశ్యమును కూడా క్రొత్త నిబంధన రచయితలు విశదీకరించారు. మోషే సృష్టిని ఐగుప్తులో నుండి ఇశ్రాయేలు యొక్క విమోచనకు మాదిరిగా చూసినట్లే, క్రొత్త నిబంధన ఆది. 1:1-2:3ను మరిగొప్ప విమోచనకు మాదిరిగా పరిగణిస్తుంది — క్రీస్తులో కలుగు రక్షణ. ఇశ్రాయేలు పాత నిబంధనలో చూసిన రక్షణ మరియు తీర్పు అనుభవములన్నీ ఆయన కుమారుడైన యేసు ద్వారా దేవుడు రక్షణను తీర్పును తెచ్చు గొప్ప అంతిమ దినము కొరకు నిరీక్షించాయి అని క్రొత్త నిబంధన బోధిస్తుంది. సృష్టిని గూర్చి మోషే ఇచ్చిన వృత్తాంతమును క్రీస్తు మీద విశేష దృష్టిని ఉంచి చూచునట్లు ఈ నమ్మకము క్రొత్త నిబంధన రచయితలను పురికొల్పింది. ఇశ్రాయేలు ప్రజలు తమ నిర్గమమును సృష్టి యొక్క వెలుగులో చూడవలసియుండినట్లు, క్రొత్త నిబంధన రచయితలు క్రీస్తును సృష్టి వెలుగులో చూశారు. క్రీస్తు యొక్క విమోచనా కార్యమును గూర్చి క్రొత్త నిబంధన బోధలను మనము అన్వేషించిన ప్రతిసారి, క్రీస్తు లోకమంతటి యొక్క విమోచనను ఒకేసారి తీసుకొనిరాలేదని క్రొత్త నిబంధన రచయితలు గ్రహించినట్లు మనము ఎల్లప్పుడూ జ్ఞాపకముంచుకోవాలి. బదులుగా, ఆయన రాజ్యము యొక్క మూడు అనుసంధాన దశలలో క్రీస్తు లోకమునకు రక్షణను తీర్పును తెచ్చినట్లు వారు నమ్మారు. మొదటి స్థానములో, ఆయన మొదటి సారి భూమి మీదికి వచ్చినప్పుడు క్రీస్తు తన ప్రజల యొక్క రక్షణ కొరకు ఎంతో సాధించాడు. క్రీస్తు మొదటి రాకడ యొక్క ఈ కాలమును, మనము రాజ్యము యొక్క ఆరంభము అని పిలువవచ్చు. క్రొత్త నిబంధన క్రీస్తు జీవితము, మరణము, పునరుత్థానము, మరియు ఆరోహణము, పెంతెకొస్తు మరియు అపొస్తలుల యొక్క మూలాధార పరిచర్యలను క్రీస్తు గొప్ప విమోచన యొక్క ఆరంభముగా చూస్తుంది. రెండవ స్థానములో, ఆయన ఈ భూమిని విడచిన తరువాత కూడా నేడు క్రీస్తు రాజ్యము కొనసాగుతుంది అని క్రొత్త నిబంధన రచయితలు అర్థము చేసుకున్నారు. ఈ కాలములో, సువార్త ప్రకటన ద్వారా దేవుని యొక్క రక్షించు కృప లోకమంతా వ్యాపిస్తుంది. అపొస్తలుల తరువాత మరియు క్రీస్తు యొక్క రాకడ వరకు గల సంఘ చరిత్ర అంతా క్రీస్తులో రక్షణ యొక్క కొనసాగింపుగా ఉన్నది. మూడవ స్థానములో, క్రీస్తు మహిమలో తిరిగివచ్చునప్పుడు రాజ్యము యొక్క నెరవేర్పులో రక్షణ దాని సంపూర్ణతలో కలుగుతుంది అని క్రొత్త నిబంధన బోధిస్తుంది. దుష్టత్వము మీద ఆయన పొందు జయమును మనము చూస్తాము, క్రీస్తునందు మృతులు లేపబడతారు, మరియు మనము ఆయనతో కలసి లోకమును పాలిస్తాము. రక్షణ క్రీస్తు యొక్క మొదటి రాకడలో ఆరంభమైయ్యింది, నేడు కొనసాగుతుంది మరియు ఆయన నెరవేర్పులో తిరిగివచ్చినప్పుడు పూర్తిచేయబడుతుంది. మోషే యొక్క సృష్టిని క్రొత్త నిబంధన రచయితలు విశదీకరించిన విధానములను అర్థము చేసుకొనుటకు క్రీస్తు రాజ్యము యొక్క ఈ మూడు దశలు చాలా ప్రాముఖ్యమైనవి కాబట్టి వీటిని మనము ఒకొక్కటిగా పరిశీలన చేయాలి. మోషే ఇశ్రాయేలుకు వ్రాసిన విధానమును అనుసరిస్తూ, క్రొత్త నిబంధన రచయితలు ఆదికాండములోని సృష్టి కథనమును క్రీస్తు రాజ్యము యొక్క ఆరంభము, కొనసాగింపు, మరియు సమాప్తిలో క్రీస్తులోని



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

రక్షణకు అన్వయించారు. మొదటిగా క్రొత్త నిబంధన ఆదికాండము మొదటి అధ్యాయమును రాజ్యము యొక్క ఆరంభమునకు ఎలా అనుసంధానం చేస్తుందో చూద్దాము.

## ఆరంభము

క్రీస్తు రాజ్యము యొక్క ఆరంభమును అనువదించుటకు క్రొత్త నిబంధన సృష్టిని ఒక అద్దముగా ఎలా ఉపయోగిస్తుంది? అనేక సందర్భములలో క్రొత్త నిబంధన క్రీస్తు యొక్క మొదటి రాకడను దేవుని నూతన సృష్టి, లేక లోకమును ఆయన మరలా రూపించుట అని సంబోధిస్తుంది. మొదటిగా యోహాను సువార్తలోని ఆరంభ మాటలను చూడండి. యోహాను 1:1-3లో మనము ఈ మాటలను చదువుతాము:

> ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవునియొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను. ఆయన ఆది యందు దేవునియొద్ద ఉండెను. సమస్తమును ఆయన మూలముగా కలిగెను, కలిగియున్నదేదియు ఆయన లేకుండ కలుగలేదు (యోహాను 1:1-3).

యోహాను సువార్త "ఆదియందు" అను మాటతో ఆరంభమవుతున్న విషయమును గమనించండి. ఈ పదములు ఆది. 1:1 యొక్క ఆరంభ పదములలో నుండి వెలువడినవని మనమంతా గ్రహించవచ్చు, అక్కడ మోషే ఇలా వ్రాశాడు:

> ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను (ఆది. 1:1).

ఆదినుండే, యోహాను తన పాఠకులను ఆదికాండములోని సృష్టి వృత్తాంతము యొక్క ఆకారములోనికి అమర్చుచున్నాడు. తరువాత సమస్తమును సృజించిన త్రిత్వములోని ఆ పురుషమూర్తి క్రీస్తే అని చెబుతూ యోహాను కొనసాగించాడు; ఆయన సృష్టిలో పలకబడిన దేవుని వాక్కు, ఆయన ద్వారా లోకము మొదట సృజించబడినది. ఈ వచనములు సృష్టి వృత్తాంతమును స్పష్టముగా సంబోధిస్తూ ఆరంభమైనప్పటికీ, యోహాను 1ను మనము చదువుట కొనసాగించినప్పుడు, యోహాను ఆదికాండములో నుండి సృష్టి వృత్తాంతమునకు సారూప్యత గల ఇతర సన్నివేశములలోనికి నిధానముగా మళ్లినట్లు మనము చూడవచ్చు. యోహాను 1:4-5 వచనములలో అతడు తరువాత ఏమి వ్రాశాడో వినండి:

> ఆయనలో జీవముండెను; ఆ జీవము మనుష్యులకు వెలుగైయుండెను. ఆ వెలుగు చీకటిలో ప్రకాశించుచున్నది గాని చీకటి దాని గ్రహింపకుండెను (యోహాను 1:4-5).

ఇక్కడ యోహాను ఆదికాండము 1లోని అంశములను, ముఖ్యముగా మొదటి దినమున చీకటిగల గజిబిజి లోకములో దేవుడు కలిగించిన వెలుగు అంశమును ప్రస్తావించుచున్నాడు. అయినను, యేసు ఆదికాండములోని వెలుగు అని సులువుగా చెప్పుటకు బదులుగా, క్రీస్తు శరీరధారియగుటను పాపము ద్వారా లోకములో కలిగిన చీకటి మీద ప్రకాశించు వెలుగుగా చూపాడు. సృష్టి నుండి క్రీస్తు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

యొక్క రాకడకు మళ్లుట ద్వారా, లోకములోని పాపపు చీకటి మీద క్రీస్తు ప్రకాశించుట ద్వారా, ఆరంభములో వలెనె దేవుడు లోకము యొక్క గజిబిజికి విరోధముగా లేచాడని యోహాను బయలుపరచాడు. ఇలాంటి ఉద్దేశమే 2 కొరింథీ. 4:6లో కనిపిస్తుంది. అక్కడ పౌలు తన పరిచర్య యొక్క మహిమను ఈ విధంగా వివరించాడు:

> అంధకారములోనుండి వెలుగు ప్రకాశించును గాక అని పలికిన దేవుడే తన మహిమను గూర్చిన జ్ఞానము యేసుక్రీస్తునందు వెల్లడిపరచుటకు మా హృదయములలో ప్రకాశించెను (2 కొరింథీ. 4:6).

"అంధకారములో నుండి వెలుగు ప్రకాశించును గాక అని పలికిన దేవుడే" అను మాటలలో పౌలు సూటిగా ఆదికాండము 1ను సంబోధించుచున్నాడు. వెలుగు ప్రత్యక్షమగుటను గూర్చి చెబుతూ సృష్టి యొక్క వాస్తవిక క్రమము మీద అతడు మొదట దృష్టి పెట్టాడు, అయితే తరువాత సృష్టి వృత్తాంతమునకు ఒక ప్రాముఖ్యమైన సమాంతరత వైపుకు దృష్టిని ఆకర్షించాడు — "దేవుని మహిమను" గూర్చిన జ్ఞానము "యేసుక్రీస్తునందు" వెల్లడిపరచుటకు "మా హృదయములలో ప్రకాశించెను." దేవుని వాస్తవిక సృష్టి కార్యము యొక్క మాదిరికి అనుసంధానము చేసినప్పుడే క్రీస్తు రాజ్యము యొక్క ఆరంభమును — క్రీస్తు ముఖము భూమి మీద కనబడు ఆ సమయము — ఉత్తమముగా అర్థము చేసుకొనవచ్చని అపొస్తలుడు సెలవిచ్చాడు. ఆదియందు వెలుగు ప్రత్యక్షమైనప్పుడు దేవుడు కనుపరచిన అదే మహిమ చీకటిగల లోకములోనికి యేసు మొదటి సారి వచ్చినప్పుడు కూడా బయలుపరచబడింది. ఈ రెండు లేఖన భాగముల ద్వారా మోషే సృష్టి వృత్తాంతము పట్ల క్రైస్తవ అవగాహనలోని ముఖ్య మూలకమును మనము కనుగొనవచ్చు. రాజ్యము యొక్క ఆరంభములో అనగా క్రీస్తు యొక్క మొదటి రాకడలో దేవుడు చేసిన కార్యము యొక్క వర్ణనను, లేక ఎదురుచూపును క్రీస్తు అనుచరులు ఆదికాండము 1లో కనుగొంటారు.

అనేక విధాలుగా, మోషేను అనుసరించిన ఇశ్రాయేలీయులు అనుభవించిన అదే శోధనను నీవు నేను కూడా ఎదుర్కొంటాము. ఇశ్రాయేలును మొదటిసారి ఐగుప్తు నుండి విడిపించినప్పుడు దేవుడు చేసిన అద్భుతమైన కార్యమునే, క్రీస్తు లోకములోనికి మొదటి సారి వచ్చినప్పుడు ఆయన చేశాడు. అయినను, రెండు వేల సంవత్సరముల క్రితం క్రీస్తులో దేవుడు చేసిన అద్భుతమైన కార్యమును చూచుటలో మనము అనేక సార్లు విఫలమవుతాము. ఒక అజ్ఞాన మానవ దృష్టికోణము నుండి, క్రీస్తు జీవితము అంత ప్రాముఖ్యమైనదిగా కనిపించదు. ఆ కాలములో జరిగిన అనేక అల్పమైన సన్నివేశముల వలె దీనిని కూడా ప్రక్కకు నెట్టివేయుట చాలా సులువైన పని. క్రీస్తును గూర్చి ఈ విధంగా ఆలోచించుటకు మనము శోధింపబడినప్పుడు, మనము క్రొత్త నిబంధన యొక్క దృక్పథమును జ్ఞాపకముంచుకోవాలి. భూమి మీద క్రీస్తు యొక్క ప్రత్యక్షత దేవుడు లోకమునకు ఇచ్చిన అంతిమ పునః-ఆదేశమునకు ఆరంభముగా ఉన్నది. పాపము మరియు మరణము అను చీకటి గజిబిజిలో నుండి దేవుడు లోకమును విమోచించియున్నాడు. దేవుడు తన సృష్టిని తన కొరకు అద్భుతమైన నిత్య జీవమును కలిగించు స్థలముగా మరియు తన స్వరూపము మహిమలో నిత్యము నివసించు స్థలముగా చేయు ప్రక్రియను యేసు యొక్క మొదటి రాకడ ఆరంభించింది. క్రీస్తుయందు మరియు క్రీస్తుయందు మాత్రమే మనము విశ్వాసముంచవలెను. ఇప్పటి వరకు, క్రీస్తు మొదటి రాకడ యొక్క ప్రాముఖ్యతను వివరించుటకు క్రొత్త నిబంధన సృష్టి వృత్తాంతమును ఉపయోగిస్తుంది అని మనము చూశాము. రాజ్యము యొక్క



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

కొనసాగింపును, అనగా క్రీస్తు మొదటి రాకడ మరియు రెండవ రాకడకు మధ్య ఉన్న కాలమును కూడా క్రొత్త నిబంధన పునః-సృష్టిగా పరిగణిస్తుంది అని ఇప్పుడు చూద్దాము.

## కొనసాగింపు

ఈ దృష్టి కోణమును ఉదహరించు ఒక సుపరిచితమైన వాక్య భాగము 2 కొరింథీ. 5:17:

> కాగా ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్త వాయెను! (2 కొరింథీ. 5:17).

ఒక వ్యక్తి క్రీస్తులో ఉన్నప్పుడు అతడు "నూతన జీవి" అవుతాడు అను విధముగా కింగ్ జేమ్స్ వెర్షన్ ఈ వచనమును అనువదిస్తుంది. ఈ అనువాదము సరికానిది ఎందుకంటే ఇది ఆదికాండము 1లోని సృష్టి వృత్తాంతమును పౌలు ఉపయోగించు విషయమును తెలియజేయుటలో విఫలమవుతుంది. దీనికి గ్రీకు వ్యక్తీకరణము క్టిసిస్ (*κτίσις*), మరియు ఇది "సృష్టి" అని సరిగా అనువదించబడాలి (ఎక్కువ శాతం ఆధునిక అనువాదముల వలె), "జీవి" అని కాదు. వాస్తవానికి, లేఖనములోని ఈ భాగమును "నూతన సృష్టి కలదు" అని అనువదించవచ్చు. రక్షించు విశ్వాసము ద్వారా ప్రజలు క్రీస్తు యొద్దకు వచ్చునప్పుడు, వారు ఒక నూతన వాతావరణము, నూతన లోకము, నూతన సృష్టిలో భాగమవుతారు అని పౌలు చెబుతున్నట్లు అనిపిస్తుంది. దీని వెలుగులో, రాజ్యము కొనసాగునప్పుడు స్త్రీ పురుషులు క్రీస్తునందు విశ్వాసముంచగా వారు నూతన సృష్టిని అనుభవిస్తారని మనము చూస్తాము. ఈ భావనలో, ఆదికాండములోని సృష్టి వృత్తాంతము క్రీస్తును విని, నమ్మి, అనుసరించు ప్రతివానికి ఏమవుతుందో అర్థము చేసుకొను మార్గముగా ఉంటుంది. మనము దేవుని నూతన సృష్టిలో భాగమైనప్పుడు, లోకము కొరకు దేవుడు కలిగియున్న ఆదర్శపూర్వకమైన క్రమమును చూచు మనము ఆశ్చర్యపడుట ఆరంభిస్తాము. ఇందు మూలముగా, ఒక వ్యక్తి యొక్క రక్షణ ప్రక్రియను మోషే సృష్టి వృత్తాంతము ఆధారంగా మరొక మార్గములో పౌలు వర్ణించుట ఆశ్చర్యము కలిగించదు. కొలస్సీ. 3:9-10లో మనము ఈ మాటలను చదువుతాము:

> ఏలయనగా ప్రాచీనస్వభావమును దాని క్రియలతో కూడ మీరు పరిత్యజించి, జ్ఞానము కలుగు నిమిత్తము దానిని సృష్టించినవాని పోలికచొప్పున నూతన పరచబడుచున్న నవీనస్వభావమును ధరించుకొనియున్నారు (కొలస్సీ. 3:9-10).

ఈ వాక్యభాగములో, ఆదికాండము 1వ అధ్యాయము దృష్ట్యా క్రీస్తు అనుచరులకు ఏమి జరుగుతుందో అపొస్తలుడు వర్ణించాడు. మనము "[మన] సృష్టికర్త పోలికచొప్పున నవీన స్వభావమును ధరించు[కొనుదము]." అవును, దేవుని ఆదర్శపూర్వకమైన లోకములో "దేవుని స్వరూపమందు" సృజించబడిన ఆదాము హవ్వలు కూడా ఉన్నారని మోషే చెప్పిన ఆది. 1:27ను పౌలు ఇక్కడ సూచించాడు. క్రీస్తు రాజ్యము యొక్క కొనసాగింపులో, దేవుని స్వరూపములుగా మన మొదటి తలిదండ్రులు కలిగియుండిన స్థితిని సంపాదించు జీవితకాల ప్రక్రియలో మనము తరచుగా "నవీనపరచబడుచున్నామని" మనము కనుగొంటాము. రాజ్యము యొక్క ఆరంభములో మాత్రమేగాక,



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దాని కొనసాగింపులో కూడా క్రీస్తు యొక్క కార్యమును అర్థము చేసుకొనుటకు క్రొత్త నిబంధన మోషే యొక్క సృష్టి వృత్తాంతమును ఉపయోగించింది అని ఈ రెండు లేఖన భాగములు తెలియజేయుచున్నాయి. అవును, క్రొత్త నిబంధన రచయితలు మోషే యొక్క సృష్టి వృత్తాంతమును ఒక చివరి దశలోనికి తీసుకొనివెళ్లారు. క్రీస్తు యొక్క మొదటి రాకడను నూతన సృష్టి యొక్క ఆరంభముగాను, రాజ్యము యొక్క కొనసాగింపును ఒకొక్కరు తమ జీవితములలో నూతన సృష్టి యొక్క పరిణామములను అనుభవించు సమయముగా మాత్రమే వారు చూడలేదుగాని, వారు సృష్టి అంశములను క్రీస్తు కార్యము యొక్క ఆఖరి దశకు కూడా అనువర్తించారు — రాజ్యము యొక్క నెరవేర్పు.

## నెరవేర్పు

ఈ విషయములో క్రొత్త నిబంధనలోని కనీసం రెండు లేఖన భాగములు స్పష్టమవుతాయి. మొదటిగా, హెబ్రీ. 4 క్రీస్తు రాకడను మోషే యొక్క సృష్టి వృత్తాంతము దృష్ట్యా సంబోధిస్తుంది:

> మరియు దేవుడు ఏడవ దినమందు తన కార్యములన్నిటిని ముగించి విశ్రమించెను అని యేడవ దినమునుగూర్చి ఆయన యొకచోట చెప్పియున్నాడు. ... కాబట్టి దేవుని ప్రజలకు విశ్రాంతి నిలిచియున్నది. ఎందుకనగా దేవుడు తన కార్యములను ముగించి విశ్రమించిన ప్రకారము, ఆయన యొక్క విశ్రాంతిలో ప్రవేశించినవాడు కూడ తన కార్యములను ముగించి విశ్రమించును. కాబట్టి ... ఆ విశ్రాంతిలో ప్రవేశించుటకు జాగ్రత్త పడుదము (హెబ్రీ. 4:4-11).

ఇశ్రాయేలును విశ్రాంతి గల దేశమైన కనానుకు వెళ్లునట్లు పురికొల్పుటకు మోషే ఆదికాండము 2లోని విశ్రాంతి దినమును ఉపయోగించినట్లే, హెబ్రీ పత్రిక రచయిత దేవుని యొక్క విశ్రాంతి దినమును క్రీస్తు తిరిగివచ్చునప్పుడు మనము అనుభవించు అంతిమ విమోచనకు సరియైన మాదిరిగా ఉపయోగించాడు. ఇదే విధముగా దేవుడు ఆదియందు లోకమును ఆదర్శవంతముగా ఆదేశించి విశ్రాంతి దిన ఆనందమును అనుగ్రహించాడు, మరియు క్రీస్తు మహిమలో తిరిగివచ్చునప్పుడు, ఆయన లోకమును పునః-ఆదేశించి తన ప్రజలకు అంతిమ సబ్బాతు విశ్రాంతి యొక్క ఆనందమును అనుగ్రహిస్తాడు. ఆ దినము కొరకు మనము ఎదురుచూచుచుండగా, క్రీస్తు తిరిగివచ్చునప్పుడు కలుగు "విశ్రాంతిలో ప్రవేశించుటకు జాగ్రత్త పడుదము" అని మనకు తెలియజేయబడింది. చివరిగా, మోషే సృష్టి వృత్తాంతము దృష్ట్యా క్రీస్తు యొక్క రెండవ రాకడను గుర్తించు అత్యంత అమోఘమైన లేఖన భాగములలో ప్రకటన 21:1 ఒకటి. యోహాను సృష్టి అంశములను క్రీస్తు రాకడకు అన్వయించిన విధానమును వినండి:

> అంతట నేను క్రొత్త ఆకాశమును క్రొత్త భూమిని చూచితిని. మొదటి ఆకాశమును మొదటి భూమియు గతించిపోయెను. సముద్రమును ఇకను లేదు (ప్రకటన 21:1).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

యోహాను “క్రొత్త ఆకాశమును క్రొత్త భూమిని” గూర్చి మాట్లాడతాడు, మరియు ఇది దేవుడు “ఆకాశములను భూమిని” సృష్టించాడు అని నివేదించు ఆది. 1:1లోని మాటను జ్ఞాపకము చేసుకుంటుంది. అంతేగాక, ఈ క్రొత్త లోకములో “సముద్రము ఇకను [ఉండదు]” అని యోహాను సెలవిచ్చాడు. దేవుడు సముద్రమును అదుపు చేసి, ఆరిన నేల కనబడి మానవ జాతి కొరకు సురక్షితమైన నివాస స్థలమును చేయుటకు దానికి ఎల్లలు వేశాడని ఆది 1:9లో మనము చదువుతాము. నూతన లోకములో, క్రీస్తు రాకడ తరువాత, ఉప్పు సముద్రములన్నీ భూమి మీద నుండి తీసివేయబడి జీవము-నిచ్చు మంచి నీరు దాని స్థానములో వస్తుంది అని మనము కనుగొంటాము. క్రీస్తు కార్యము కూడా ఆదికాండము 1లోని సృష్టి దినములను పోలియున్నది, కాని క్రీస్తులో దేవుడు మరిముందుకు వెళ్లాడు, ఆదర్శపూర్వకమైన క్రమమును తెచ్చుటకు మరి ముందుకు వెళ్లాడు. సర్వలోకము నూతన ఆకాశములు మరియు నూతన భూమిగా పునః-సృజించబడుతుంది, దేవుడు మరియు ఆయన ప్రజలు ఆ నూతన లోకమును కలసి ఆనందిస్తారు.

దురదృష్టవశాత్తు, క్రైస్తవులు చాలా సార్లు తమ నిత్య నిరీక్షణను గూర్చి సృష్టితో నిమిత్తం లేకుండా ఆలోచిస్తారు. మనము మన నిత్యత్వమును పరలోకమందున్న ఆత్మీయ లోకములో గడుపుతామని వారు ఊహిస్తారు. కాని క్రొత్త నిబంధన దీనిని గూర్చి చాలా స్పష్టముగా ఉంది. మన అంతిమ గమ్యము సృష్టి యొక్క ఏడవ దినమున నియమించబడిన విశ్రాంతిలోనికి తిరిగివెళ్లుట అవుతుంది. నూతన ఆకాశములు మరియు నూతన భూమిలో మనము నిత్యత్వమును గడుపుతాము. మోషే దినములలో ఇశ్రాయేలు యొక్క నిరీక్షణ ఇదే, మరియు నేడు కూడా మన నిరీక్షణ ఇదే. క్రొత్త నిబంధనలోని మార్గదర్శకమును మనము అనుసరించినప్పుడు, ఆదికాండము యొక్క మొదటి అధ్యాయమును గూర్చి అనేక రోజుల క్రితం జరిగిన సన్నివేశముల యొక్క ఒక నివేదిక మాత్రమే అన్నట్లు ఆలోచన చేయకూడదు. అది క్రీస్తు యొక్క మొదటి రాకడలో దేవుడు చేసిన దానికి, నేడు అనుదినము మన జీవితములలో ఆయన చేయుచున్నదానికి, మరియు క్రీస్తు తిరిగివచ్చునప్పుడు ఒక దినమున దేవుడు పూర్తి చేయుదానికి వర్ణనగా కూడా ఉంది.

క్రీస్తు రాజ్యము యొక్క మూడు దశలు అన్నిటిలో, లోకములోని మరియు మన జీవితాలలోని పాపము మరియు మరణమను గజిబిజికి వ్యతిరేకముగా దేవుడు కార్యము చేస్తాడు. రాజ్యము యొక్క ఆరంభము, కొనసాగింపు మరియు నెరవేర్పులో, ఆయన లోకమును దాని యొక్క ఆదర్శపూర్వకమైన ముగింపు వైపునకు ఆయన నడిపిస్తాడు — ఆయన ప్రజల కొరకు అద్భుతమైన నూతన సృష్టి.

## ముగింపు

ఈ పాఠంలో మనము మూడు ముఖ్యమైన ఆలోచనలను చూశాము: ఆదికాండము 1-11 అధ్యాయముల యొక్క ఉద్దేశ్యము, ఆదికాండము 1:1-2:3 యొక్క నిర్మాణము మరియు వాస్తవిక అర్థము, మరియు సృష్టి వృత్తాంతము యొక్క అంశములను క్రొత్త నిబంధన క్రీస్తుకు మరియు మన



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

జీవితములకు అనువర్తించు విధానములు. మోషే సృష్టి నివేదికను ఈ విధముగా ఆశ్రయించుటవలన కలుగు భావములు నేటికి దిగ్భ్రమపరచేవిగా ఉన్నాయి.

నేటి కాలములోని క్రైస్తవులుగా, ఆదికాండములో మోషే యొక్క వాస్తవిక ఉద్దేశ్యము క్రీస్తులో మన జీవితములకు కూడా అనువర్తించబడుతుంది. ఆదికాండము యొక్క ఆరంభ అధ్యాయములను మొదటసారి వినిన ఇశ్రాయేలీయుల వలె, ఈ పాపభరితమైన లోకములో క్రీస్తును అనుసరించుచుండగా మనము కూడా చాలా సులువుగా నిరుత్సాహపడిపోతాము. దేవుని యొక్క ఆదర్శపూర్వకమైన లోకము వైపుకు దేవుని మార్గములో వారు నడచుచున్నారని నమ్మునట్లు మోషే తన పాఠకులను ప్రోత్సహించినట్లే, క్రీస్తులో ఈ ఆదర్శపూర్వకమైన లోకము వైపుకు దేవుని అద్భుతమైన మార్గములో మనము నడచుచుండగా మనము కూడా ప్రోత్సహించబడాలి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.